



# విజయభాను







విశాఖపట్నం, శుక్రవారం 01-11-2019 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 46 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## అధిక సాగుకు భూసార పరీక్షలు తప్పనిసరి

- వర్షపాతం, విత్తనాల పంపిణీపై ఆరా
- భూసార పరీక్షా పరికరాలను పరిశీలించిన సీఎం జగన్



తాడేపల్లి: భారత దేశానికి వెన్నెముక రైతన్న. అటువంటి రైతు పంట పండించేముందు భూసార పరీక్షలు చేయించుకుని విత్తనాలు విత్తితే ఆ భూమిలో బంగారం పండినట్టే. పంట వేసే ముందు నేలసారం, వర్షపాతం, విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు తరువాయి 2లో..

## జమ్మూలో రాష్ట్రపతి పాలన రద్దు చేశారు

- జమ్మూ కశ్మీర్ తొలి లెఫ్టినెంట్ గవర్నర్‌గా
- గిరీష్ చంద్ర ముర్ము ప్రమాణ స్వీకారం
- కశ్మీర్ చరిత్రలో ఇదో మలుపు



శ్రీనగర్: జమ్మూ కశ్మీర్ తొలి లెఫ్ట్‌నెంట్ గవర్నర్‌గా గిరీష్ చంద్ర ముర్ము ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూ కశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గీతా మిట్టల్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. సీనియర్ ఐఎఎస్ రాధాకృష్ణ మాథుర్ లద్దాఖ్ ప్రాంతానికి తొలి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో.. జమ్మూ కశ్మీర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనను గురువారం రద్దు చేశారు. పార్లమెంటు ఆమోదించిన రాష్ట్ర విభజన చట్టం ప్రకారం.. జమ్మూ-కశ్మీర్ ఓ కేంద్ర పాలిత ప్రాంతంగా, లద్దాఖ్ రెండో కేంద్ర పాలిత ప్రాంతంగా గురువారం నుంచి పాలనా వ్యవహారాలు సాగుతాయి. ఈ విభజనతో దేశంలో కేంద్ర పాలిత రాష్ట్రాల సంఖ్య ఏడుకు పెరుగుతాయి. రాష్ట్రాల సంఖ్య 28కి తగ్గుతాయి. 72 ఏళ్ల కశ్మీర్ సంక్షుభిత చరిత్రలో ఇదో మలుపు. 1947 అక్టోబరు 26న అప్పటి కశ్మీర్ మహారాజా హరిసింగ్ భారత యూనియన్‌లో రాష్ట్రాన్ని తరువాయి 2లో..

## విప్లవాత్మక ధర్మ పోరాటాలకు వేదిక విశాఖ శారదాపీఠం

- పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి
- అంగరంగ వైభవంగా శ్రీచరణుల జన్మదినోత్సవ వేడుకలు
- వేడుకలను పర్యవేక్షించిన ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి
- పలు సాంఘిక, సామాజిక, సేవా కార్యక్రమాలు
- ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్
- వేదపండితుల ఆశీర్వాదాలు.. టీటీడీ నుంచి పట్టువస్త్రాల సమర్పణ
- వివిధ దేవాలయాలనుంచి వచ్చిన అర్చకస్వాములు, శేష వస్త్రములు, ప్రసాదముల అందజేత



విశాఖపట్నం/ పెందుర్తి : విప్లవాత్మకమైన ధర్మ పోరాటాలకు వేదిక శారదాపీఠం అని పేర్కొన్నారు. ఈ పీఠం రజోగుణంతో కూడిన తపోపీఠమని పీఠాధిపతి స్వరూపానందేంద్ర తెలిపారు. కేవలం పాడిత్యానికే ప్రాధాన్యం కాకుండా సామాజిక దృక్పథంతో విశాఖ శ్రీ శారదా పీఠం ముందుకు సాగుతుందని, విప్లవాత్మకమైన ధర్మ పోరాటాలకు కూడా ఈ పీఠం వేదిక అని స్పష్టం చేసారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉపాసనతోనే తమకు పోరాట పటిమ లభించిందని వివరించారు. ధర్మపోరాటాలకు వేదికగా మాత్రమే కాకుండా ధర్మం కోసం పోరాడే వారికి కూడా వెన్నుదన్నుగా ఉంటుందని ఉద్ఘాటించారు. హిందూ ధర్మపరిరక్షణ కోసం విశాఖ శ్రీ శారదాపీఠం పుట్టినదని అన్నారు. హిందూ ధర్మం గొప్పగా వెలుగొందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర తరువాయి 8లో..



## కులభూషణ్ జాదవ్ కేసులో భారత్ భారీ విజయం

న్యూయార్క్: పాక్ చెరలో ఉన్న మాజీ నేవీ అధికారి కులభూషణ్ జాదవ్ కేసులో భారత్ మరో విజయం సాధించింది. ఈ కేసులో పాకిస్థాన్‌ను అంతర్జాతీయ న్యాయస్థానం మరోసారి తీవ్రంగా తప్పు బట్టింది. వియత్నాం ఒప్పందాన్ని పాకిస్థాన్ తరువాయి 2లో..

## సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నం మన ఐక్యతే



### పటేల్ కల నెరవేరింది..
### ఆర్టికల్ 370 రద్దు ఆయనకే అంకితం
### పధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ : బర్డోలీ వీరుడు, భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని ఐక్యతా విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ ఘన నివాళులర్పించారు. అనంతరం ఏక్‌తా దివస్ పరేడ్‌లో పాల్గొని ప్రసంగించిన మోదీ.. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఐక్యతే మన సంస్కృతి, సంప్రదాయం, కల అని ప్రధాని ప్రశంసించారు. భిన్న సంస్కృతులు, సంప్రదా యాలు, వేషభాషలు మన దేశానికే ప్రత్యేకమని అన్నారు. ఐక్యత గురించి తరువాయి 2లో..

## సీనియర్ నటి గీతాంజలి కన్నుమూత





వార్త 7వ పేజీలో..

## గిరిజనులతో మైత్రిని కొనసాగిస్తాను

### ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



విజయనగరం: గిరిజనుల జీవన విధానాన్ని తను వ్యక్తిగతంగా చూశానని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు. వారితో మైత్రిని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని పాచిపెంట మండలం అమ్మవలస ఆదివాసి గ్రామాన్ని గవర్నర్ బిశ్వభూషణ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్ రైతు భరోసా కింద లబ్ధి పొందిన గిరిజన రైతులతో మాట్లాడారు. వాళ్ల బ్యాంకు ఖాతాలకు ఎంత సొమ్ము జమ అవుతుందో ఆరా తీశారు. ఈ క్రమంలో అమ్మవలస ఆదివాసి గిరిజన రైతులు సాగుచేస్తున్న ఉద్యాన వన పంటలను సందర్శించి గిరిజన రైతులతో ముచ్చటించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న వరి , మొక్కజొన్న, అరటి, పత్తి, మామిడి, జీడిమామిడి తదితర పంటల సాగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమ్మవలస ఆదివాసి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి పుష్పశ్రీ వాణి, ఎమ్మెల్యే రాజన్న దొర కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తరువాయి 2లో..

## రన్ ఫర్ యూనిటీ

- సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉంటాం
- పటేల్ కృషి మరువలేనిది
- డీజీపీ గౌతమ్ సవాంగ్



విజయవాడ: జాతీయ సమైఖ్యతా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్, కలెక్టర్ ఇంతియాజ్, సీసీ ద్వారక తిరుమలరావుతో పాటు లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ రవిశంకర్ హజరయ్యారు. డీజీపీ గౌతమ్ సవాంగ్ ఈ సందర్భంగా పోలీసుల చేత దేశ సమగ్రాభివ ృద్ధికి కట్టుబడి ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని ఏకం చేయండంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ క ృషి మరువలేనిదని అన్నారు. పోలీసులు కుడా వివిధ విభాగాల్లో కలిసి పనిచేయడం వల్ల మంచి పురోగతి సాధిస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేస్తే ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. కాగా విద్యార్థి దశ నుంచే ఐక్యతా భావం పెంపొందించాలని ఆయన సూచించారు. అనంతరం బెంజిసర్కిల్ నుంచి సీఏఆర్ గ్రౌండ్ వరకు తరువాయి 2లో..




# భక్తి శ్రద్ధలతో నాగులచవితి పూజలు



దేవరాపల్లి : మండలంలో నాగులచవితిని పురస్కరించుకొని పలు పుట్టలో పాలు, ప్రసాదాలు పెట్టి నాగేంద్రునికి ప్రజలు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా తమ కుటుంబసభ్యులతో కలిసి పాము పుట్టలో పాలు పోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఉమ్మడి కుటంబాలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నాగరాజుకు పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# రైవాడకు పర్యాటకుల తాకిడి



దేవరాపల్లి : నాగులచవితి పురస్కరించుకొని మండలంలోని రైవాడ జలాశయం పర్యాటకులతో గురువారం కిటకిటలాడింది. ప్రతి ఏడాది పండగదినాల్లో ఈ జలాశయాన్ని చేసేందుకు వందల సంఖ్యలో జనం తరలిరావడంతో ఈ పరిసర ప్రాంతాలు ఆనందంతో అలరాడుతున్నాయి.

# లక్కవరంలో ఉత్సాహంగా ఎడ్లబండి పరుగు పోటీలు

## ప్రత్యేక ఆకర్షణగా నిలచిన గుర్రం-ఎద్దు పరుగుపందెం



లక్కవరంలో గుర్రం-ఎద్దు పరుగుపందెంను ఉత్సాహంగా తిలకిస్తున్న గ్రామస్తులు

చోడవరం : మండలంలోని లక్కవరం గ్రామంలో నాగుల చవితి సందర్భంగా ఎడ్లబండి పరుగుపందాల పోటీలు గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. చోడవరం మండలంతో పాటు పరిసర మండలాల నుంచి పలు గ్రామాలకు చెందిన ఎడ్ల బళ్లు పాల్గొన్నాయి. పోటీలలో ప్రత్యేక ఆకర్షణగా గుర్రం, ఎద్దును ఒకే బండికి కట్టి పరుగు తీయించడంతో పలువురు ఆశక్తిగా తిలకించారు. గుర్రంకు ధీటుగా ఎద్దు పరు గెత్తడం గ్రామీ ణులను ఎంతగానో అలరించింది. పోటీ అనంతరం విజేతలకు గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ నిర్వాహకుల చేతుల మీదుగా బహుమతులను అందచేశారు.

# భీమిలీబీచ్‌లో ఇద్దరు గల్లంతు



భీమునిపట్నం : భీమిలి జోనల్ కార్యాలయం ఎదురుగా ఉన్న గోస్తనీ నది లో ఇద్దరు యువకులు గల్లంతైనట్లు భీమిలి పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. విశాఖపట్నం ఆరిలోవకి చెందిన విశాఖపట్టణం లో బాసర కాలేజీలో ఇంటర్ ప్రధమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 5గురు స్నేహితులు భీమిలి బీచ్ కు మధ్యాహ్నం వచ్చారు. కాగా వారు బీచ్ లో స్నానం చేస్తుండగా బలమైన కెరటం రావడంతో ఎల్. నవీన్ (16), దువ్వి. శ్రీను (16) లు గల్లంతు అయ్యారని చెప్పారు. వీరిని అక్కడే ఉన్న మత్స్యకారులు వారిని రక్షించాడనికి వెళ్లే లోపు ఇద్దరు మునిగి పోయారు. ఇద్దరులో దువ్వి శ్రీను మృతదేహం సాయంత్రం ఐదు గంటలకు బీచ్‌ఒడ్డు కి వచ్చిందని చెప్పారు. భీమిలి సిఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా నాగులచవితి పూజలు



ఎస్.రాయవరం : నాగులచవితి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కుటుంబ సమేతంగా పొలాల్లో వున్న పుట్టల వద్దకు వెళ్ళి పండ్లు, చిమ్మిలి, పాలు, గుడ్లు నైవేద్యం సమర్పించి నాగేంద్రునికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. బాణా సంచా కాల్చారు. మహిళలు పుట్ట ఉపవాస దీక్షలు చేశారు.

# గౌరి పరమేశ్వర పంచరాత్రి మహోత్సవలు




విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 35వార్డు కప్పరాడలో శ్రీ గౌరి పరమేశ్వర సేవా సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ గౌరి పరమేశ్వర పంచరాత్రి మహోత్సవంలో పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె.రాజు గారు ఈ కార్యక్రమంలో 35 వార్డు అధ్యక్షులు కటుమూరి సతీష్,సేనాపతి అప్పారావు,నీలి రవి, సుకుమార్,సుధాకర్, కనకరాజు,సూరిబాబు, శ్రీనిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రారంభించిన అయ్యప్పస్వామి పీఠం



*స్థానిక మాధవధారలో కార్తీక మాసం ప్రారంభంలో బుధవారం నుంచి అయ్యప్ప స్వామి దీక్షలు ప్రతి సంత్సరం లాగానే మాధవధారలో 11మంది స్వాములతో 50 రోజులు పాటు దీక్షలు చేసేందుకు గురుస్వామి బమ్మిడి. సంతోష్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో పండితులు రామకృష్ణ శర్మ గారితో అయ్యప్ప స్వామి వారి పీఠంను భక్తిశ్రద్ధలతో స్థాపించడం జరిగింది.*

# స్వరూపానందేంద్ర సరస్వతి స్వామివారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కె.కె.రాజు



విశాఖపట్నం : రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి , ప్రసాద్ రాజు, వి.యం.ఆర్.డి.ఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ లతో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామివారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 144వ జయంతి, కొవ్వొత్తుల రాలీ




విశాఖ సిటీః ఉక్కు మనిషి స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని, మరియు హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 144వ జయంతి గురువారం ఘనంగా విశాఖపట్నంలో జరిగింది. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు అలాగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు దేశమంతటా ఏక్తా దివస్‌ను గురువారం జరుపుకున్నారు.

విశాఖపట్నంలో సాయంత్రం 5 గంటలకు విక్టరీ ఎట్ సీ, బీచ్ రోడ్డు నుండి వుడా పార్కు వరకు శ్రీ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడమైనది.

ఈ ర్యాలీలో పలువురు ప్రముఖులు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు డాక్టర్ హరిబాబు, మాజీ ఎంపీ, పేర్ల సాంబమూర్తి, జాతీయ కౌన్సిల్ సభ్యులు, పురుషోత్తమ రావు, మాజీ డి ఐ జి, బి ఎస్ ఎఫ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి వి నారాయణ రావు, ఎస్ వి ఎస్ ప్రకాష్ రెడ్డి, ఎన్. విజయానంద రెడ్డి, వల్లూరు మోహన్ రావు, నగర ప్రధాన కార్యదర్శి కేశవ్ కాంత్, కె ప్రశాంతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నం మన ఐక్యతే

మన ఇతిహాసాలు సైతం విశదీకరించాయని, భిన్నత్వంలో ఏకత్వమే భారత దేశానికి ప్రపంచదేశాల్లో గుర్తింపు తీసు కొచ్చిందన్నారు. ఐక్యత, వైవిధ్యంలో మనం ఎప్పుడూ రాజీపడలేదని, భారత సమగ్రతకు పటేల్ విగ్రహం చిహ్నమని అన్నారు. దేశ ఐక్యత విషయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్గదర్శకాలను అనుసరించాలని, ఆయన వ్యక్తిత్వమే మనకు ఓ పవిత్రమైన సందేశమని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాలూ ఐక్యత కోసం పాటుపడుతున్నాయని, దీనిని కొనసాగించడం ఇప్పుడు భారత్‌కు సవాల్‌గా మారిందని అన్నారు. ఈ సవాల్‌ను మనమంతా స్వీకరించి ఐక్యతను నిలబెడతామన్న నమ్మకం తనకు ఉందని వ్యాఖ్యానించారు. మనపై యుద్ధం చేసి గెలవలేని వారు మన ఐక్యతను దెబ్బతీయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పటేల్ వంటి మహనీయలను స్ఫూర్తిగా తీసుకోవాలని, కుటిల యత్నాలు చేసే వారికి తగిన గుణపాఠం చెప్పాలని పరోక్షంగా పాక్‌ను మోదీ హెచ్చరించారు. ఒక్క జమ్మూకశ్మీర్‌లోనే ఆర్టికల్ 370 అమల్లో ఉండేదని, ఇది అక్కడ ఉగ్రవాదాన్ని పెంచిపోషించిందని మోదీ అన్నారు. స్వయం ప్రతిపత్తిని రద్దుచేసి భారత్‌ను ఒక్కటి చేశామని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచంలోనే ఉగ్రవాదులకు కశ్మీర్ స్థావరంగా మారిందని, ఉగ్రవాదం కారణంగా గత మూడు దశాబ్దాల్లో 40వేల మంది ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమంది తల్లులు తమ బిడ్డలను పోగొట్టుకున్నారని చెప్పారు. అరాచక శక్తులను అణచివేయడానికే ఆర్టికల్ 370 రద్దు చేశామని, దీనిని పటేల్‌కు అంకితమిస్తున్నామని ప్రధాని తెలిపారు. కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను రద్దుచేయడంతోనే పటేల్ కల నెరవేరిందన్నారు. సమైక్యతా పూజారి పటేల్ జయంతి సాక్షిగా జమ్మూ కశ్మీర్‌లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామని అని మోదీ పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్, లడఖ్‌ను వేరుచేసి కొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టామని అన్నారు. పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకుని దేశంలో భావోద్వేగ, ఆర్థిక, రాజ్యాంగ సమైక్యత దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు.

# అధిక సాగుకు భూసార పరీక్షలు తప్పనిసరి

తప్పని సరిగా సరిచూసుకుని ఉపయోగించినవాడు రైతన్న తన భూమిలో అధిక లాభాలను ఆర్జించే విధంగా పంటను పండించగలడనడంలో సందేహం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.. గురువారం తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రి కన్నబాబు, వ్యవసాయశాఖ అధికారులతో సమావేశమైన సీఎం.. పురుగు మందులు, ఎరువుల సరఫరా, దుకాణాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూసార పరీక్షా పరికరాలను సీఎం జగన్ పరిశీలించారు. ఈ ఏడాది రాష్ట్రంలో వర్షపాతం, వ్యవసాయం, విత్తనాల పంపిణీ, గ్రామాల్లో ఏర్పాటు కానున్న వర్కషాపులు గురించి సీఎం ఆరా తీశారు.

# జమ్మూలో రాష్ట్రపతి పాలన రద్దు చేశారు

విలీనం చేస్తూ- ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఏక్సెషన్ పై సంతకం చేశారు. జమ్మూ కశ్మీర్ తన రాష్ట్ర హోదాను కోల్పోయింది. ఆర్టికల్ 370ని నిర్వీర్యం చేస్తూ, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజిస్తూ ఈ ఆగస్టు 5న ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అక్టోబర్ 30 అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ అర్ధరాత్రి 12 గంటలు దాటగానే ఓ నోటిఫికేషన్ విడుదల చేసింది. జమ్మూ కశ్మీర్ రాష్ట్రం అన్న పదాన్ని తీసేసి కేంద్ర పాలిత ప్రాంతం అని మార్పు చేసింది. ఇకపై శాశ్వత నివాసులు, వారసత్వంగా వచ్చే రాష్ట్రాంశాలు.. మొదలైనవి ఉండబోవని స్పష్టం చేసింది. మిగిలిన అన్ని రాష్ట్రాలకు మాదిరిగానే కేంద్ర చట్టాలన్నీ ఈ రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకూ వర్తిస్తాయని పేర్కొంది. తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జన్మదినమైన అక్టోబరు 31 నాడే కశ్మీర్ పూర్తిగా భారత్‌లో విలీనమవుతుండడం విశేషం.

# కులభూషణ్ జాదవ్ కేసులో భారత్ భారీ విజయం

ఉల్లంఘించిందంటూ ఐక్యరాజ్య సమితి సాధారణ సభకు అంతర్జాతీయ న్యాయస్థానం అధ్యక్షుడు అబ్దుల్‌ఖావీ యూసఫ్ తాజాగా విన్నవించారు. సాధారణ సభకు బుధవారం సమర్పించిన తన నివేదికలో పూర్తి వివరాలను అందించారు. ఈ ఏడాది జులై 17న ఇచ్చిన తీర్పులో ఇదే విషయాన్ని తెలిపామన్న ఆయన.. వియత్నం ఒప్పందంలోని ఆర్టికల్ 36ను పాకిస్థాన్ ఉల్లంఘించిన విషయాన్ని చెప్పారు.

గూఢచర్యం ఆరోపణలపై కులభూషణ్ జాదవ్‌ను 2016లో పాకిస్థాన్ అరెస్ట్ చేసింది. అనంతరం 2017లో పాక్ మిలిటరీ కోర్టు ఆయనకు మరణశిక్ష విధించగా.. నెదర్లాండ్స్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానంలో భారత్ సవాల్ చేసింది. ఈ కేసులో వాదనల అనంతరం ఉరిశిక్షను పునఃసమీక్షించాలంటూ ఈ ఏడాది జులై 17న ఐసీజే తీర్పు ఇచ్చింది. ఆయన నిర్బంధాన్ని తప్పుబట్టిన కోర్టు.. తక్షణం దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని పాక్‌ను ఆదేశించింది.

# గిరిజనులతో మైత్రిని కొనసాగిస్తాను

గవర్నర్ ప్రసంగిస్తూ.. గిరిజనుల జీవన విధానాన్ని వ్యక్తిగతంగా చూసి, వారి సమస్యలు తెలుసుకున్నానని తెలిపారు. సమస్యల పరిష్కార చర్యలపై ప్రభుత్వానికి సూచిస్తానని పేర్కొన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు వేల సంవత్సరాలు నుంచి వచ్చాయని.. ఇప్పుడున్న పరిస్థితుల్లో వాటిని కాపాడటం సవాలుతో కూడుకున్న పని అని అన్నారు. ప్రస్తుతం విద్య, ఆరోగ్యం రెండు ప్రధాన అంశాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని నిర్వహించే క్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గిరిజన యువత ఉపాధి కోసం కొత్త రంగాలను ఎంచుకొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. పోటీ పరిక్షలకు సిద్ధం అవుతూ.. తమను తాము మార్చుకుని ప్రభుత్వం సహకారం పొందాలని వివరించారు. షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజన సమస్యలు తెలుసుకోవడంతో పాటు.. పరిష్కారం కోసం ఆ వివరాలను ప్రభుత్వానికి సూచించడం తన బాధ్యత అన్నారు. గిరిజనులతో మాట్లాడటం చాలా ఆనందంగా ఉందని.. ఈ మైత్రి బంధాన్ని భవిష్యత్‌లో కూడా కొనసాగిస్తాని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని.. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ.. గిరిజనులకు ప్రభుత్వాభివృద్ధి ఫలాలు అందుతున్న తీరును పరిశీలించేందుకు గవర్నర్ రావడం శుభసూచకం అన్నారు. ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. ఇంకా చాలా ప్రాంతాల్లో విద్య, వైద్యం అందాల్సి ఉందని గుర్తుచేశారు. పాడేరులో మెడికల్ కళాశాల, సాలూరులో గిరిజన విశ్వ విద్యాలయం రాబోతున్నాయని వెల్లడించారు. గిరిజన అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని శ్రీవాణి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కోటియా గ్రామాల సమస్యను ఎమ్మెల్యే రాజన్నదొర గవర్నర్ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం రాజన్న దొర మాట్లాడుతూ.. కోటియా గ్రామాల గిరిజనులు సరిహద్దు సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అభివృద్ధిలో ఒడిషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య పోటీతత్వం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ప్రజలు రెండు రాష్ట్రాల మధ్య నలిగిపోతున్నారని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించాలని గవర్నర్‌కి విన్నవించినట్టు తెలిపారు.

# రన్ ఫర్ యూనిటీ

సాగనున్న సమైక్యత పరుగుకు డీజీపీ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సమైక్యత పరుగులో పోలీసులతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఇక సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు 'ఏక్తా దినోత్సవం' లో భాగంగా 'రన్ ఫర్ యూనిట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ నుంచి కోనేరు సెంటరు వరకు ఈ ఐక్యత పరుగును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.



*మాజీ -మంత్రివర్యులు మరియు అల్వార్ దాస్ గ్రూప్ చైర్మన్, లేట్ అల్వార్ దాస్ గారి 89 వ పుట్టినరోజు వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు విగ్రహానికి పూల మాల వేసి శుభాకాంక్షలు తెలిపరిచారు. ఈ కార్యక్రమంలో ఎం.పి ఎం.వి.వి. సత్యనారాయణ అక్రమాని విజయ్ నిర్మల పాల్గొన్నారు.*

# దేశ ఐక్యతకు సర్దార్ కృషి అమోఘం

- పార్లమెంట్ మాజీ సభ్యుడు కంభంపాటి హరిబాబు
- సర్దార్ వల్లభాయ్ పటేల్ 144వ జయంతి వేడుక



విశాఖపట్నం: గురువారం ఉదయం సర్దార్ వల్లభాయ్ పటేల్ 144వ జయంతి వేడుక భారతీయ జనతా పార్టీ శ్రేణులు సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద జరుపుకున్నారు, ముఖ్య అతిథిగా పార్లమెంట్ మాజీ సభ్యుడు కంభంపాటి హరిబాబు ఉన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశం ఐక్యంగా ఉండటం కోసం చేసిన కృషిని కొనియాడారు, భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత సుమారు ఐదు వందల అరవై సంస్థానాల విలీనాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థవంతంగా పూర్తి చేశారు, వారు మన దేశానికి చేసిన అనేక సేవలను కొనియాడారు

అయితే ఆయన విగ్రహం వద్ద సరైన ఏర్పాట్లు లేకపోవడంతొ చింతించారు, దండ వేసేందుకు కూడా లేకపోవడం వల్ల కార్యకర్తలు నాయకులు ఇబ్బంది పడ్డారు ఈ కార్యక్రమానికి నగర మాజీ అధ్యక్షులు పి వి నారాయణ రావు , రవీంద్ర రెడ్డి, ప్రకాష్ రెడ్డి, పేర్ల సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

## 3న అనకాపల్లిలో టెట్, డీఎస్సీ ఉచిత అవగాహన సదస్సు

### శ్రీ గౌరీ గ్రంథాలయం ఆధ్వర్యంలో..

అనకాపల్లి : నిరుద్యోగులకు శిక్షణా కేంద్రం, ఉపాధి కల్పనకు దిక్సూచి 75 ఏళ్ల ఘన చరిత్ర కల్గిన అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయం ఆధ్వర్యంలో టెట్, టీఆర్జీ (టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్)-డీఎస్సీ పోస్టులకు ఉచిత అవగాహన సదస్సు నవంబర్ 3న ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరగనున్నదని గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.

సదస్సు శ్రీ గౌరీ గ్రంథాలయం పోటీ పరీక్షల శిక్షణాలయంలో జరుగుతుందన్నారు. టెట్, టీఆర్జీ-డీఎస్సీ-2019 టీచర్ పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనున్న నేపథ్యంలో సైకాలజీ, జనరల్ నాలెడ్జ్, మెథడాలజీ అంశాలపై సదస్సు జరుగుతుందన్నారు.

పాఠశాల విద్యా శాఖ, మున్సిపల్ స్కూళ్లల్లో రాష్ట్రం మొత్తం మీద 13 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.

రాష్ట్ర స్థాయి ఛత్రోపాధ్యాయులైన ఎం.తిరుపతిరావు, పి.అప్పలనాయుడు, ఎ.దుర్గాప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తారన్నారు. సదస్సుకు హాజరు కాగోరు అభ్యర్థులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు.

అవగాహన సదస్సు 125 మంది విద్యార్థులకు మాత్రమే పరిమితమన్నారు. వివరాలకు 92471 87355, 92471 66511 మొబైల్ నంబర్లను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు డయల్ యువర్ యూనివర్సిటీ

### విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమివ్వనున్న అధికారులు

ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వ విద్యాలయంలో నేడు డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిస్తారు. విద్యార్థులు 0891 284 4455 నంబరుకు ఫోన్ చేసి తన సందే హాలకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. ప్రతీ నెల మొదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీని నిర్వహించడం జరుగుతుంది.

## నవంబర్ 30న కార్తీక కళా మహోత్సవం

### సంప్రదాయం సంచాలకులు స్వాతి సోమనాథ్

శ్రీకాకుళం : నవంబర్ 30న మరియు డిసెంబర్ 1వ తేదీన కళ్లేపల్లిలోని సంప్రదాయం సంగీత నాట్య కళా గురుకులంలో కార్తీక కళా మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సంప్రదాయం సంచాల టకులు స్వాతీ సోమనాథ్ పేర్కొన్నారు. సంప్రదాయం సంగీత నాట్య కళా గురుకులం ఆధ్వర్యంలో ఈ నెల 30న, డిసెంబర్ 1న జాతీయ నృత్య సంగీత ఉత్సవం 2019 ను నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. ఈ మహోత్సవంలో అంతర్జాతీయ మరియు స్థానిక కళా కారులతో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కూచిపూడి గురు డాక్టర్ పసుమర్తి శేషుబాబు గారిచే భామా కలాపంతో పాటు పూర్వరంగంపై శిక్షణ నిర్వహించబడు తుందని చెప్పారు. ఈ శిక్షణలో పాల్గొనదలచిన ఔత్సాహిక నృత్య కళాకారులు 77319 09837 లేదా76600 83532 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని ఆమె వివరించారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-SrDME-WAT-127-2019

పని పేరు: విశాఖపట్నం కోచింగ్ డిపో వద్ద కోచ్‌లలో అమర్చిన బయో-టాయిలెట్స్ నందు ప్రస్తుతమున్న P-ట్రాప్‌ను S-ట్రాప్‌గా మార్చుట.

సుమారు పని విలువ: ₹ 1,63,68,075/-, బయానా: ₹ 2,31,900/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-. పని పూర్తి చేయు కాలం: 12 నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 26.11.2019న 1500 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయుటమైనది.

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు, వాల్తేరు

PR-468/K/19-20


# వర్శిటీలో చవితి సందడి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నాగుల చవితి సందడి నెలకొంది. పెద్దసంఖ్యలో నగరవాసులు వర్సిటీలో నాగుల చవితిని పురస్కరించుకుని పూజలు జరిపారు. వర్సిటీ వ్యాప్తంగా ఉన్న పుట్టల్లో పాలుపోసి పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో ప్రజలు రావడంతో వర్సిటీలో పండుగ వాతావరణం దర్శనమిచ్చింది. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ దంపతులు వర్సిటీలో పూజలు జరిపారు.

### అంభేరుపురం, గజపతినగరం గ్రామాలలో

## ఘనంగా గౌరమ్మ మేడ ఉత్సవం



చోడవరం : మండలంలోని అంభేరుపురం మగతాకళ్లాల, గజపతినగరం జంక్షన్ వారి ఆధ్వర్యంలో గౌరమ్మ మేడ ఉత్సవం గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఆయా గ్రామాలలో నెలకొల్పిన గౌరీ పార్వతిదేవికి నాగుల చవితి రోజున వివిధ రకాలైన పండ్లు, ఫలాహారాలు, వరి పనలను నైవేద్యంగా సమర్పించడం ఆనవాయతీగా వస్తుంది. వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలతో గ్రామస్తులంతా గురువారం ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### జూనియర్ కళాశాలలో

## సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి



భీమునిపట్నం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లబాయి పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినంగా నిర్వహించారు దీనిని పురస్కరించు కొని కళాశాల ప్రిన్సిపల్ పి. ఉమారాణి మాట్లడుతూ పటేల్ యొక్క జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులచే జాతీయ ఐక్యత ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం ఎన్.ఎస్ఎస్ వాలంటీర్లు ఐక్యత పరుగును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు పి.వేణుగోపాల్, కె.ప్రసాదరావు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ కృషిఫలితమే సమైక్య భారతావిర్భావం

### ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు



ఆంధ్ర విశ్వకళాపరిషత్: దేశాన్ని ఐక్యం చేసి ఒక్కటిగా నడిపించిన ఘతన సర్ధార్ వల్లభాయ్ పటేల్‌దేనని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలను మనం అనుభవించడానికి కారణం పటేల్ చేసిన కృషి కీలకమన్నారు. అఖండ భారతావని ఆయన జరిపిన దౌత్యం వలనే సాధ్యపడిందన్నారు. ఉక్కుమనిషిగా ఆయనను పిలవడం ఎంతో సమంజసమన్నారు.

విద్యార్థులు భారతీయుల భిన్నత్వంలో ఏకత్వం భావాన్ని అర్థం చేసుకుంటూ ముందకు సాగాలన్నారు.

భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపే శక్తి యువతకు ఉందన్నారు. ఉన్నత మేధోసంపత్తితో ప్రపంచ దేశాలకు అవసరమైన సాంకేతికతలను అభివృద్ధి చేస్తున్న దేశంగా భారత్ నిలుస్తోందన్నారు. భారత దేశ మానవ వనరులకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఐక్యతా ప్రతిజ్ఞ చేసారు.

## జాతీయ సమైక్యత ప్రజాస్వామ్యానికి బలం

### గీతం వైస్‌ఛాన్సలర్ ప్రొ. శివరామకృష్ణ




సాగర్‌నగర్: వివిధ మతాలు, ప్రాంతాలు, భాషలు మాట్లాడే భారతీయులందరూ ఏ విధమైన వైషమ్యాలకు తావులేకుండా జాతీయ సమైక్యతతో కలిసి ఉండడం దేశ ప్రజాస్వామ్యానికి బలం, అవసరం కూడా అని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. కె. శివరామకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ పేరిట గురువారం గీతం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పరమత సహనం, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు విలువలను అర్థం చేసుకోవడం ద్వారా యువతరం జాతీయ భావాలను పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహించిన ర్యాలీని రిజిస్ట్రార్ ప్రొ. కెవిజిబి బాలాజీతో కలిసి వైస్ ఛాన్సలర్ ప్రారంభించారు. అనంతరం వివిధ రాష్ట్రాలకు చెందిన నర్సింగ్ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ షేక్ సంఘద్దీన్, జాక్టర్ మహ్మద్ చిష్టి, డాక్టర్ సురేంద్ర బాబు నాయక్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ సిహెచ్ మురళీమోహన్, డాక్టర్ జివిఎస్. రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆళ్వార్‌దాస్ జయంతి వేడుకలు

### మెగా రక్తదాన శిబిరం




విశాఖ సిటీ: స్థానిక సమత కళాశాలలో ఆళ్వార్ దాస్ జయంతి మరియు సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతి సంద ర్భంగా ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మరియు ఏ.ఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ డాక్టర్. సుగంది ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయ రవీంద్ర మరియు గౌరవ అతిథిగా ఏయూ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హరినాథ్, డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయ రవీంద్ర మాట్లాడుతూ అల్వార్ దాసు 89వ జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా అల్వార్ దాస్ విద్యా సంస్థలలో జయంతి వేడుకలు నిర్వహించడం మరియు వివిధ రకాల సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం గౌరవ అతిథి హరినాథ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 145వ జయంతి అల్వార్ దాస్ 89వ జయంతి సందర్భంగా నిర్వహించి నటువంటి మెగా రక్తదాన శిబిరంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, దానిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని తోటి విద్యార్థులకు మన మొట్టమొదటి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ప్రతి ఏడాది నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ అంటే మనకు గుర్తు ఉండే పేరు ఉక్కు మనిషి అని భారతదేశానికి స్వతంత్రం రావడానికి వల్లభాయ్ పటేల్ పాత్ర చాలా కీలకమైనదని ఆయన యొక్క దేశభక్తి ప్రతి విద్యార్థికి ఆదర్శంగా ఉండాలని కోరారు.

అలాగే అల్వార్ దాస్ ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన చదువును అందించాలనే కోరికతో అల్వార్ విద్యాసంస్థల ఏర్పాటు చేయడం జరిగింది అని, ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్రీయ ఏక్తా దివాస్ పై విద్యార్థులచే ప్రతిజ్ఞ తీసుకోవడం జరిగింది. మరియు విద్యార్థులచే వ్యాసరచన పోటీలు, ఆటల పోటీలు నిర్వహిం చడం జరిగింది.

20వ వార్డు రామజోగిపేట రామలింగేశ్వర ఆలయంలో అయ్యప్ప స్వామి భక్తులు పిలుపు మేరకు రాష్ట్ర కార్యదర్శ యువజన విభాగము మరియు 20వ వార్డు వైఎస్ఆర్ సీపీ మాజీ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్నారు.



# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే గుర్తింపు

- విశాఖలో స్పోర్ట్స్‌హబ్ నిర్వహణకు పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పిస్తాం - ఆంధ్ర రాష్ట్ర కేరమ్స్ సంస్థ లోగో ఆవిష్కరించిన మంత్రి ధర్మాన కృష్ణ దాస్ , పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.వి.ఆర్ గణబాబు



విశాఖ సిటీ: విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లో రాణిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణ దాస్ పెర్కొన్నారు . ఈమేరకు మద్రిపాలెం వుడా లేఅవుట్ వద్ద శివ శివాని స్కూల్‌లో గురువారం సాయంత్రం ఆంధ్ర రాష్ట్ర కేరమ్స్ సంస్థ 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమవేశంలో మాట్లాడారు . పురుషులకు అలాగే మహిళలకు క్రీడలో రాణిస్తే అన్నిరంగాల్లో వారికి సముచిత స్థానం లభిస్తుందన్నారు . ప్రస్తుత ప్రభుత్వాలు క్రీడాకారులకు ప్రొత్సాకాలు అందిస్తున్నాయని గుర్తు చేసారు .పార్టీలకతీతంగా క్రీడలకు ప్రాధాన్యమిస్తామన్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే దిశగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు రాజకీయాల్లోకి రాకముందు తాను ఒక క్రీడాకారుడినేనని అప్పట్లో క్రీడల వలన మంచి గుర్తింపు లభించిందని అన్నారు . అదే విధంగా ఆంధ్ర స్టేట్ క్యారమ్ అసోసియేషన్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు ఆంధ్రా కేరమ్ కార్యవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.వి.ఆర్ గణబాబు మాట్లడుతూ ఆంధ్ర రాష్ట్ర కేరమ్స్ సంస్థ ఆధ్వర్యంలో 50 మున్సిపల్, జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు . క్రీడలకు కేరమ్స్‌లో మంచి గుర్తింపు వుందని అన్నారు . ఆంధ్ర రాష్ట్ర కేరమ్స్ సంస్థకు తనవంతు సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తామని తెలియజేశారు. ఆంధ్ర స్టేట్ క్యారమ్ అసోసియేషన్ 2020 నుండి జనవరి 9 - 12 వరకు , 50 సంవత్సరాల సేవ యొక్క గోల్డెన్ జూబ్లీ వేడుకలు ,స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు నీరజ్ కుమార్ సంపత్తి పేర్కొన్నారు .ఆ మూడు రోజులు ఆంధ్ర రాష్ట్రంలో వివిధ ప్రాతాలనుండి వచ్చిన 300 మంది క్రీడాకారులు ఆడుతార ని , 50 పాఠశాలల్లో ఈ పోటీలు నిర్వహిస్తామని , అదేవిధముగా ఫైనల్ శివ శివాని స్కూల్‌లో నిర్వహిస్తా మన్నారు. గెలుపొందిన వారికి మంత్రి అవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు . అనంతరం ప్రస్తుత రాష్ట్ర క్రీడాకారిణి జాతీయ స్థాయి స్వర్ణ పతక విజేత అండర్ 19 హరిప్రియతో కలిసి కేరమ్ ఆడారు . అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ధర్మాన కృష్ణ దాస్ , పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.వి.ఆర్ గణబాబు ఆంధ్ర రాష్ట్ర కేరమ్స్ సంస్థ లోగో ఆవిష్కరించారు. కార్యక్రములో ఆంధ్ర స్టేట్ క్యారమ్ అసోసియేషన్ కార్యనిర్వహక కార్యదర్శి ఎల్ .కృష్ణారావు, రాష్ట్ర చాంపియన్ సి.హెచ్ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర విజేత వై.ఎస్ .డి రమేష్ క్రీడాకారిణి షేక్ . హస్నా సమీరా ,డాక్టర్ ప్రీతి సంపత్తి ,మరియు అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



విజయభాను

## సంపాదకీయం

### సౌదీతో స్నేహ'బంధం'

సౌదీ అరేబియా వ్యవస్థాగతంగా భారీ పరివర్తనకు నోచుకుంటున్న సందర్భంలో ప్రధాని మోదీ తాజా పర్యటన కీలకమైందిగా మారింది. ఇప్పటివరకు సౌదీతో సంబంధాలు అంటే చమురు దిగుమతి చేసుకోవడం, అక్కడ భారతీయ కార్మికులు పనిచేయడమనేవే ప్రధానాంశాలుగా ఉండేవి. భారత్ చమురు అవసరాలలో 18 శాతం సౌదీ అరేబియా తీరుస్తున్నది. మన దేశానికి చెందిన దాదాపు 26 లక్షలమంది కార్మికులు సౌదీ అరేబియాలో ఉన్నారు. కానీ ఇప్పుడు సౌదీ అరేబియా ఆర్థికవ్యవస్థ బహువిధాలుగా విస్తరిస్తున్నది. సౌదీ ప్రభుత్వరంగ చమురు సంస్థను కూడా విదేశీ పెట్టుబడుల కోసం అమ్మకానికి పెట్టడం గమనార్హం. సౌదీ అరేబియా భారీ ఎత్తున పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్న నేపథ్యంలో గత రెండు మూడేండ్లుగా పెట్టుబడుల కోసం సదస్సులు నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగానే ఈయేటి ఫ్యూచర్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషియేటివ్ సదస్సు కోసం ప్రధాని మోదీ సౌదీ అరేబియా పర్యటించి, యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)తో చర్చలు జరిపారు. భారత్, సౌదీ అరేబియా మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. చమురు, సహజవాయువు, రక్షణ, విమానయానం, వ్యవసాయం, సృజనాత్మక సాంకేతిక పరిజ్ఞానం, సంప్రదాయేతర ఇంధనం మొదలైనరంగాలలో దాదాపు డజను ఒప్పందాలపై రెండు దేశాలు సంతకాలు చేశాయి. జలమార్గాల భద్ర త ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ దీనిపై కూడా ఒప్పం దం కుదుర్చుకోవాలని నిర్ణయించాయి. ఉగ్రవాదాన్ని ఖండించడమే కాక, ఈ జాడ్యాన్ని ఏ మతానికో, జాతికో ముడిపెట్టకూడదని రెండు దేశాలు సంయుక్త ప్రకటనలో అభిప్రాయపడ్డాయి. చమురు రంగంలో కొత్త ప్రాజెక్టులు చేపడుతూనే, కొత్తగా తెరుచుకుంటున్న రంగాలలో ప్రవేశించాలనేది భారత్ వ్యూహం. సౌదీ అరేబియా ఆర్థికవ్యవస్థ కొన్ని దశాబ్దాలుగా చమురుపైనే ఆధారపడి ఉన్నది. కానీ ప్రపంచఆర్థిక వ్యవస్థకు చమురే ఇరుసుగా ఉండే కాలం పోయింది. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రతి దేశమూ విదేశీ పెట్టుబడులను ఆహ్వానించవలసి వస్తున్నది. అందువల్ల తాము కూడా ఉత్పత్తి, సేవా రంగాలను ప్రోత్సహించాలని సౌదీ ప్రభుత్వం నిర్ణయించింది. ఆంతరంగికం గా సరళీకరణ విధానాలను అనుసరించడం, ప్రపంచ ఆర్థికవ్యవస్థతో అనుసంధానం చేయ డం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. ఇందుకోసం విజన్ 2030 పేర సౌదీ అరేబియా పరివర్తనా కార్యక్రమం వేగంగా సాగుతున్నది. ప్రపంచంలోని పది అగ్రశ్రేణి క్యాపిటల్ మార్కెట్లలో ఒకటిగా ఉండాలని, పదేండ్లలో 1.6 ట్రిలియన్ రియాల్స్ మేర పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ ఏడాది చమురేతర వృద్ధి 2.9 శాతం ఉంటుందని ఐఎంఎఫ్ అంచనా. సౌదీ అరేబియా సంస్కరణల పరంగా జి20 కూటమిలో నాలుగవ స్థానంలో ఉందని ప్రపంచబ్యాంక్ గుర్తించింది. దేశంలో డిజిటల్ మౌలిక వసతులు భారీగా విస్తరించాయి. 12 బిలియన్ డాలర్ల ఐటీ మార్కెట్‌గా అవతరించడమే కాకుండా, పది బిలియన్ డాలర్ల టెక్నాలజీ మార్కెట్ కోసం రంగం సిద్ధమవుతున్నది. మత పరంగా ఇస్లామిక్ ప్రపంచంలో పెద్ద పాత్ర పోషించడం, భౌగోళికంగా ఆఫ్రికా, ఆసియా ఖండాల కూడలిగా, యూరప్‌కు సమీపంగా ఉండటం కలిసి వచ్చే అంశాలు. భారీ పెట్టుబడులు పెట్టే స్థోమత కూడా సౌదీకి ఉన్నది. సౌదీ యువతరాన్ని నిపుణులుగా తీర్చిదిద్దే ప్రయత్నం సాగుతున్నది. తమ ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేవిగా కొన్ని దేశాలను సౌదీ గుర్తించింది. ఇందులో అమెరికా, చైనా, జపాన్, దక్షిణకొరియా, జర్మనీ, ఫ్రాన్స్, యూకెతో పాటు భారత్ కూడా ఉన్నది. సౌదీ అరేబియాలో ఆర్థిక, సామాజిక ఆధునీకరణ కార్యక్రమాలను పూర్తిగా ఉపయోగించుకోవడమే ప్రధాని మోదీ తాజా పర్యటన లక్ష్యం. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి సౌదీ యువరాజు ఎంబీఎస్ కొన్ని మతపరమైన ఆంక్షల ను ఎత్తివేశాడు. అన్ని మతాలను, సంప్రదాయాలను అనుమతించే విధంగా ఉదారంగా వ్యవహరిస్తున్నట్టు పెట్టుబడుల సదస్సులో ప్రకటించాడు. గత మూడేండ్లలో మత పోలీసుల అధికారాల ను తగ్గించాడు. మహిళల హక్కులను కొన్నింటిని గుర్తించాడు. సినిమాహాళ్ళపై నిషేధాన్ని ఎత్తివేశాడు. రెస్టారెంట్లలో సంగీతాన్ని అనుమతించాడు. సంగీత కచ్చేరీలను కొంత మేర జరుపుకోనిస్తున్నాడు. కానీ ఎంబీఎస్ చెబుతున్నట్టుగా భారీ మార్పు లేమీ చోటు చేసుకోలేదు. ఎంబీఎస్ చేతికి పగ్గాలు వచ్చిన తరువాత అనేక హత్యలు, కిడ్నాపులు జరిగాయి. టర్కీలోని సౌదీ రాయబార కార్యాలయంలో ప్రముఖ పాత్రికేయుడు, అసమ్మతివాది ఖషోగ్గిని ముక్కలుగా నరికి చంపిన తరువాత ప్రపంచవ్యాప్తంగా నిరసన వ్యక్తమైంది. ప్రముఖ కంపెనీలు కూడా సౌదీలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపడం లేదు. ఆర్థికరంగ మార్పులతో పాటు ప్రజాస్వామిక సమాజం ఏర్పడ టం కూడా అవసరం. లేకపోతే నిరంకుశ వ్యవస్థ మరింత వికృతంగా తయారవుతుంది.

## జగనన్న అమ్మఒడి పథకంలో విస్తృతంగా పుస్తకాల పంపిణీ




విశాఖ సిటీ : జగనన్న 'అమ్మఒడి పథకం'లో భాగంగా వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం అధ్వర్యంలో నగరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీలు భాగంగా గురువారం పెదవాల్తేరు కె.డి.పి.ఎమ్. పాఠశాలలో వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బి. కాంతారావు ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యారులకు నోటు సకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నగర నాయకులు అక్కరమాని వెంకటరావు హాజరయ్యి ఆయన మాట్లాడుతూ జగనన్న అమ్మఒడి పథకంలో భాగంగా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నోట పుస్తకాల పంపిణీ చేసి అమ్మఒడి ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం శుభపరిణామమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'అమ్మఒడి పథకం' భృహత్తర కార్యక్రమమని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బి. కాంతారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాట్లాడుతూ ఏ ఒక్కరూ పేదరికంలో ఉన్నత విద్యకు దూరం కాకూడదని అందరికీ విద్య అందించవలసిన ధృడసంకల్పంతో జగనన్న అమ్మఒడి పథకాన్ని దేశంలోనే మొట్టమొదట ఇలాంటి భృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ అమ్మఒడి పథకం ద్వారా చదువు మధ్యలో మానేసే డ్రాపౌట్స్ తగ్గించడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించడంలో దోహదం చేస్తారని అన్నారు. ఈ పథకం ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయుట కొరకు 2020 జనవరి 26 వరకు నోట పుస్తకాల పంపిణీ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమములో వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం ఏయూ అధ్యక్షులు బి. మోహన్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి ఎమ్.కళ్యాణ్, విద్యార్థి నాయుకులు సి.హెచ్. క్రాంతికిరణ్, కె. సాయిక్రిష్ణ, నిషేక్, అనీల్, లీలాకృష్ణ, వెంకటేశ్, త్రినాథ్, కుమార్, వై.యస్.ఆర్.సి.పి. 11వ వార్డు అధ్యక్షులు నీల్ రెడ్డి, బి.సి. సెల్ తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు సురాడ దాసు, తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ కృషిఫలితమే సమైక్య భారతం ఆవిర్భావం

### ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు

ఆంధ్ర విశ్వకళాపరిషత్ : దేశాన్ని ఐక్యం చేసి ఒక్కటిగా నడిపించిన ఘతన సర్దార్ వల్లభాయ్ పటేల్‌దేనని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలను మనం అనుభవించడానికి కారణం పటేల్ చేసిన కృషి కీలకమన్నారు. అఖండ భారతావని ఆయన జరిపిన దౌత్యం వలనే సాధ్యపడిందన్నారు. ఉక్కుమనిషిగా ఆయనను పిలవడం ఎంతో సమంజసమన్నారు. విద్యార్థులు భారతీయుల భిన్నత్వంలో ఏకత్వం భావాన్ని అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపే శక్తి యువతకు ఉందన్నారు. ఉన్నత మేధోసంపత్తితో ప్రపంచ దేశాలకు అవసరమైన సాంకేతికతలను అభివృద్ధి చేస్తున్న దేశంగా భారత్ నిలుస్తోందన్నారు. భారత దేశ మానవ వనరులకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఐక్యతా ప్రతిజ్ఞ చేసారు.

## రక్షణ రంగాలలో సివిల్ ఇంజనీర్ల పాత్ర కీలకం

### ఎంఇఎస్ చీఫ్ ఇంజనీర్ బ్రిగేడియర్ కుమనన్



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : దేశ రక్షణ రంగాలలో సివిల్ ఇంజనీరింగ్ నిపుణుల భూమిక ఎంతో కీలకమైనదని ఎంఇఎస్ చీఫ్ ఇంజనీర్ బ్రిగేడియర్ కుమనన్ అన్నారు. ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ' రోల్ ఆఫ్ పైల్స్ ఇన్ సాయిల్ రిటెన్షన్ ఇన్ డీప్ ఎక్సవేషన్స్ అండ్ డీప్ ఫౌండేషన్స్' అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ దళాలకు అవసరమైన అత్యవసర వంతెనలు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే వీటిని నిర్మించడం అవసరమన్నారు. రక్షణ రంగంలో సివిల్ ఇంజనీరింగ్ నిపుణులు చేపట్టే బాధ్యతలను వివరించారు. సివిల్ ఇంజనీరింగ్ నిపుణుడు రవికిరణ్ వైద్య మాట్లాడుతూ ధీర్ఘకాలం మన్నే నిర్మాణాలు ఎంతో అవసరమన్నారు. భవనాల నాణ్యతను పరిరక్షిస్తూ, సహజ వనరులను సంరక్షించడం ఇంజనీర్ల బాధ్యతన్నారు. పరిశోధన పత్రాలను ఎక్కువగా చదవడానికి విద్యార్తులు ఆసక్తి చూపాలన్నారు. రానున్న దశాబ్ధ కాలాన్ని నూతన జ్ఞానాన్ని పెంపొందిచుకోవడానికి వినియోగించుకోవాలని సూచించారు. సదస్సు కన్వీనర్ ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వర్తమాన అంశాలనే సదస్సు అంశాలను స్వీకరించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి టి.వి ప్రవీణ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలను ప్రధానం చేశారు.

## సమకవియం

### శ్రీకృష్ణ దేవుడు

అదిగదిగో దేవుడు
శ్రీ కృష్ణ దేవుడు
సర్వ మంతా వున్నాడు.
పరమాత్ముని తలచుటయే పుణ్యమైన దినమని
ప్రతి దినము పరమావది మీరని
గోవర్ధన గిరినెత్తి-భయమన్నది పోగొట్టి
వెతలు మోత మోసిరి- ప్రజలు చెంత నిలిచిరి
క్షణమంత పిలుపుతో - సాయమెంతో వుందని
శ్రమజీవన సాధనలో - సర్వజీవ రాసివి;
కొరత లేని జీవనం - ప్రతి ప్రాణికి ప్రాప్తివి.
పాడగా పాటయందు
ఆడగా ఆటయందు
పనిపాటులు యందును
చిత్తం, శరణం అనుకొని
లేనిదంటు తీరెను
ఉన్నదెంతో యిచ్చెను
విశ్వమంత దివ్యము - దివ్యమైన తేజము.

కవిత రచన :
మజ్జి శ్యామసుందరరావు

## వలంటీర్ల కళ్ళల్లో ఆనందం నింపాలి

గాజువాక: వలంటీర్ల గా విధులు నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడంతో వారు నిరోత్యహానికి గురయ్యారని,వారికి సకాలంలో జీతాలు చెల్లించి వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపాలని వైకాపా నేత పొట్టిమూర్తి ఎం పి విజాయసాయిరెడ్డికి విజ్ఞప్తి చేసారు.ఈ మేరకు నగరంలో జరిగిన కార్యక్రమంలో విజయసాయిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పారిశ్రమకప్రాంతంలో ని పలుసమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామ చచ్చివాలయల నిర్వహనకు సామాజిక భవనాలు కేటాయించడంతో గ్రామస్తులంతా అగ్రహం వ్యక్తం చేస్తున్నారని దీనిని ఒక్కసారి పరిశీలన చేసి గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు.పొట్టిమూర్తి వెంట వైకాపా నాయకులు తదితరులు పాల్గున్నారు

## ఘనంగా నాగులచవితి



అచ్యుతాపురం : మండలంలో నాగులచవితి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు .కుటుంబ సమేతంగా పుట్ట వద్దకు వెళ్లి నాగేంద్రుడకు పూజలు నిర్వహించారు .

## ఉద్యోగ భద్రత కల్పిస్తా

### సీఎం జగన్‌ను కలిసిన 108, 104 ఉద్యోగులు


తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం 108, 104 అంబులెన్స్ ఉద్యోగులు కలిసి తమ సమస్యలు విన్నవించారు. ఉద్యోగ భదత్ర కల్పిస్తానని సీఎం స్పందించడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బల్లి కిరణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ..108లలో పనిచేసే టెక్నిషియన్లకు రూ.30వేలు, పైలెట్లకు రూ.28వేలు జీతాలు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. 104లో పనిచేసే ఉద్యోగులకు రూ.28వేలు, డ్రైవర్లకు 26వేలు జీతాలు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారని 104 ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఫణి, సింహాచలం వెల్లడించారు. 104 వైద్యులకు సర్వీస్ వెయిటేజీ ఇచ్చి రాబోయే నియామకాల్లో లబ్ధి చేస్తామని సీఎం తెలిపారన్నారు.

## ఏపీ పోలీసుల పనితీరు భేష్

గుజరాత్: ఏపీ పోలీసుల పనితీరుపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. గుజరాత్ వడోదరలో పోలీస్ టెక్నికల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఏపీ పోలీస్ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో స్పందన, వీకాఫ్‌పై ప్రధాని మోదీ వివరాలు అడిగి తెలుసు కున్నారు. స్పందన, వీకాఫ్‌ల పనితీరును ప్రశంసిస్తూ పూర్తి స్థాయిలో వివరాలు అందజేయాలని ఏపీ పోలీసులకు మోదీ సూచించారు.

# పరమ పవిత్రం... కేదారం

## సంకీర్తన



పరమేశ్వరుని సన్నిధానాల్లో పరమ పవిత్రమైనది కేదార్‌నాథ్ మహాక్షేత్రం. హిమగిరుల్లో నెలకొన్న ఈ క్షేత్రం ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటిగా యుగయుగాలుగా వేలాదిమంది భక్తుల పూజలు అందుకుంటోంది. రుద్రహిమాలయ పర్వత ప్రాంతాల్లోని ఈ క్షేత్రాన్ని దర్శించాలంటే భక్తులు చాలా శ్రమించాల్సి వుంటుంది. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రప్రయాగ్ జిల్లాలోని పర్వతాల్లో పరమశివుడు కేదారేశ్వరుడిగా భక్తులకు దర్శన మిస్తారు. శీతాకాలంలో ఆలయాన్ని పూర్తిగా మూసివేస్తారు. వేసవి కాలం ప్రారంభంలోనే ఆలయాన్ని తెరవడం సంప్రదాయంగా వస్తోంది. మందాకిని నది జన్మస్థానం కూడా కేదార్‌నాథ్ సమీప పర్వతాల్లోనే వుంది.

**స్వయంభువుగా శివుడు..**

పరమశివుడు ఇక్కడ స్వయంభువుగా భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదిస్తుంటాడు. ద్వాపరయుగంలో కురుక్షేత్ర యుద్ధం అనంతరం పాండవులు విజేతలుగా నిలుస్తారు. అయితే యుద్ధంలో తమ సొంత దాయాదులను చంప వలసివచ్చినందుకు ఎంతగానో వేదనకు గురవుతారు. తమ పాపాల నుంచి విముక్తి పొందేందుకు మహేశ్వరుని దర్శనం కోసం హిమాలయాలకు చేరుకుంటారు. ఈశ్వరుడు వృషభరూపంలో కేదారం వద్ద వుండటాన్ని పాండవులు గమనిస్తారు. వారు వచ్చేలోగా శివుడు భూమిలోకి వెళ్లిపోతాడు. పాండవులకు మోపురం మాత్రమే దర్శనమిస్తుంది. ఆ దర్శనంతో పాండవులకు పాప విముక్తి కలుగుతుంది. భూమిలోకి వెళ్లిన పరమేశ్వరుని ముఖ భాగం నేపాల్‌లోని పశుపతినాథ ఆలయంలో వున్నట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. మధ్యమహేశ్వర్, తుంగ్‌నాథ్, రుద్రనాథ్, కల్పేశ్వర్, కేదార్‌నాథ్... ఈ ఐదింటిని పంచ కేదార్‌నాథ్ క్షేత్రాలుగా పేర్కొంటారు.

ఆధ్యాత్మికశిఖరం

మంచుకొండల్లోని కేదార్‌నాథ్ క్షేత్రానికి చేరుకోవడం అత్యంత శ్రమతో కూడుకున్న పని. కానీ శివానుగ్రహం భక్తుల్ని ఆ ఇబ్బందులనుంచి దూరం చేస్తుంది. ఇక్కడ ఆలయాన్ని పాండవులు నిర్మించారని తెలుస్తోంది. అనంతరం ఆదిశంకరాచార్యులు ప్రాచీన ఆలయానికి సమీపంలోనే ప్రస్తుతం మనం చూసే ఆలయాన్ని నిర్మించారు. ఎన్నో వందల సంవత్సరాలు మంచుతో కప్పబడిన మహాపుణ్యక్షేత్రం అనంతరం దర్శనమివ్వడం భగవద్ అనుగ్రహమే. ఆదిశంకరులు ఇక్కడి నుంచే కైలాసానికి చేరుకున్నట్టు ప్రాచీన గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఆదిశంకరుల సమాధిని కూడా ఆలయ సమీపంలో దర్శించవచ్చు. మంచు కొండల నడుమ పెద్ద పెద్ద రాళ్లతో ఆలయాన్ని నిర్మించడం దైవానుగ్రహమని పెద్దలు చెబుతారు. ఆలయం ముందు భాగంలో కుంతీదేవి, పాండవులు, శ్రీకృష్ణ విగ్రహాలు వుంటాయి. ఆలయం ముందు నంది విగ్రహం వుంటుంది. ఆలయంలో పరమశివుడు సదాశివమూర్తిగా దర్శన మిస్తారు.



***కొండలనెక్కి... శ్రమను అధిగమించి..***

ఉత్తరాఖండ్‌లోని పవిత్రపుణ్యక్షేత్రాలైన కేదార్‌నాథ్, బద్రీనాథ్, యమునోత్రి, గంగోత్రిలను దర్శించుకోవడాన్ని మినీ చార్‌ధామ్ యాత్రగా పేర్కొంటారు. కేదార్‌నాథ్ ప్రయాణం క్లిష్టంగా వుంటుంది. రిషికేశ్ నుంచి గౌరీకుండ్ వరకు సులభంగా చేరుకోవచ్చు. గౌరీకుండ్ నుంచి గుర్రాలు, డోలీలు లేదా కాలినడక ద్వారా ప్రయాణించాల్సి వుంటుంది. హిమపాతంతో కూడిన ప్రతికూల వాతావరణంలో భక్తులు ప్రయాణించాలి. హెలికాప్టర్ల సర్వీసులను ఉత్తరాఖండ్ ప్రభుత్వం కల్పించింది. కానీ ఈ ప్రయాణానికి ఛార్జీలు ఎక్కువగా ఉన్నాయి. సముద్రమట్టానికి దాదాపు 3500 మీటర్ల ఎత్తులో వుండే కేదార్‌నాథ్‌ను చేరుకోవడంతో బడలిక మొత్తం ఎగిరిపోతుంది. ఆ నీలకంఠుని దర్శనంతో ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# కొత్త కమిటీ ఎన్నిక



యానాం : యానాం ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు గౌ.పండు సిద్ధార్థ కుమార్, నక్క వాసుదేవరావు, పువ్వల రాజా రామ్మోహన్, బోడ పాటి సురేష్ మరియు కళ్ళు నూకంబరం (మాజీ కమిటి)వారి సమక్షంలో కొత్త బాడిని (కొత్త కమిటీ)ని ఎన్నుకొనుటకు బుధ వారం సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశములో క్రింది వారిని కొత్త కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

చెల్లి గోపినాద్, గెడ్డం అప్పారావు, బచ్చల విజయసాగర్, పువ్వల మధుసూధనరావు, పాము సత్యనారాయణ, కోరుకొండ సుబ్బలక్ష్మి, పాలిక వి.యస్.ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జిల్లెల శ్రీకాంత్, ముర్రే మీరాసాహెబ్, వడ్డీ విజయభాస్కర్, నల్ల సూర్యప్రకాష్, కురాటి రవికిరణ్.

# కాజ్‌వే అవతల నిలిచిన ఆటోలు



దేవరాపల్లి : ఇటీవల కురిసిన వర్షాలతో పాటు, రైవాడ జలాశయం నీరు విడుదల చేయడంతో దేవరాపల్లి శారదా నది వద్ద నిర్మించిన కాజేవే కొట్టుకుపోవడంతో రెండు మండలాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం రాకపోకలు నిలిచిపోవడంతో కాజేవే ఇరువైపులా ఆటోలు, జీపులు పెట్టి ప్రయాణికులు కోసం ఎదురు చూస్తున్నారు. గురువారం నాగులచవితి పురస్కరించుకొని ప్రయాణికులు రాక పోకల కోసం వరసగా ఆటోలను నిలిపిఉంచారు. అయిన ప్రయాణికులు రాకపోవడంతో రాత్రి వరకు ఆటోలు అక్కడే నిలిచిపోయాయి.

# ఘనంగా నాగులచవితి వేడుకలు

చీడికాడ : నాగులచవితి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కుటుంబ సమేతంగా పొలాల్లో వున్న పుట్టవద్దకి వెళ్ళి పాలు, గుడ్లు, పండ్లు, సిమ్మిడి నైవేద్యం సమర్పించి నాగ వేంద్రుడుకి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు.

# కార్పొరేషన్ రుణాల గడువు పొడిగింపు

చీడికాడ : ఈ ఏడాది బీసీ, కాపు, ఎంబిసి తదితర కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు పొందేందుకు దరఖాస్తు గడువును నవంబర్ 30 వరకు పొడిగించినట్లు ఎంపీడీవో విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కార్పొరేషన్‌ల ద్వారా యూనిట్లను బట్టి రూ.2లక్షలు నుంచి రూ.10 లక్షల వరకు రుణం పొందవచ్చునని ఆమె పేర్కొన్నారు. 18సం॥ల నుంచి 50 ఏళ్ళ మధ్య వయస్కులు దరఖాస్తుకు అర్హులన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన నకళ్ళను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఆమె అన్నారు.

# గురుదాస్ దాస్‌గుప్తా మృతికి సీపీఐ జిల్లా సమితి సంతాపం

శ్రీకాకుళం: భారతకమ్యూనిస్ట్ పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, కార్మిక ఉద్యమనేత, ఉత్తమ పార్లమెంటేరియన్ గురుదాస్ దాస్‌గుప్తా మృతికి సీపీఐ శ్రీకాకుళం జిల్లా సమితి తీవ్ర సంతాపాన్ని తెలిపింది. ఈ మేరకు గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి సనపల నర్సింహులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురుదాస్ దాస్‌గుప్తా మృతితో కమ్యూనిస్ట్ ఉద్యమానికి, కార్మిక వర్గా పోరాటాలకు తీరనిలోటన్నారు. సుదీర్ఘకాలం పాటు కార్మిక ఉద్యమనేతగా, పార్లమెంట్ సభ్యునిగా 14ఏళ్లు రాజ్యసభ సభ్యునిగా సేవలందించినటువంటి గొప్పవ్యక్తి అని కొనియాడారు. ఆయన మృతికి తీవ్రసంతాపాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలిపారు.

# ఘనంగా ఎన్టీపీసీలో నిఘా వారోత్సవాలు




పరవాడ : ఎన్టీపీసీ సింహద్రిలో కార్యక్రంమలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అక్టోబర్ 28 న చిఫ్ జనరల్ మెనజర్ వి.సుదర్శనబాబు హాజరై ఆయన చేతులు మీదుగా ప్రారంభించి కార్మికులు అందరూచేత ప్రమాణం చేయించారు. అక్టోబర్ 28 నుండి నవంబర్ 2 తేదీ వరకు పలు సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విశాఖపట్టణం పోలిస్ కమిషనర్ ఆర్.కే.మినా హాజరు అయ్యారు. అనంతరము ఆయన మాట్లాడుతూ విజిలెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ఆంగ్లాంధ్రను చేసే యోచన మానుకోవాలి




అచ్యుతాపురం : రాష్ట్రాన్ని ఆంగ్లాంధ్ర ప్రదేశ్ ను చేసే యోచన మానుకోవాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కస్తూరి రంగన్ కమిషన్ కేంద్రానికి సమర్పించిన జాతీయ నూతన విద్యా విధానంలో ముసాయిదాలో ఎనిమిదవ తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధన జరగాలని పేర్కొందన్నారు. ఇందుకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరంలో ఒకటి నుండి ఎనిమిదవ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టాలని నిర్ణయించడం తెలుగు భాషా సంస్కృతులు పట్ల పాలకుల తీరు నిదర్శనమన్నారు .విద్యా సంస్కరణలపై ప్రభుత్వం నియమించిన బాలకృష్ణన్ కమిటి సమగ్ర నివేదిక ఇచ్చిన తరువాత విస్తృత చర్చ జరగాలని ఆయన అన్నారు. అంతకముందు రాష్ట్ర కౌన్సిలర్ కెఎస్ఎస్ సాయి ప్రసాద్ పర్య వేక్షణలో మండల శాఖను ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా ధోని నూకరాజు, ఉపాధ్యక్షులుగా విసి హెపార్వతి, కె చిరంజీవిరావు ,ప్రదాన కార్య దర్శిలు కొల్లి రాజు, కార్యదర్శిలుగా కృష్ణ కుమారి, రాజు, జిల్లా కౌన్సిలర్లు జి.మధు, మారిశెట్టి వెంకటప్పారావు, ఆడిట్ కమిటి కన్వీనర్‌గా ఎన్.ఎల్ జ్యోత్స్నలు ఎన్నికయ్యారు.

# పిఆర్ఎస్ఐ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ




విశాఖపట్నం : డిసెంబర్ 13 నుండి 15 వ తేదీ వరకూ హెటల్ తాజ్ క్రిష్ణా, హైదరాబాద్‌లో 41వ అఖిల భారత పౌర సంబంధాల సదస్సు పోస్టర్‌ను ఉపరాష్ట్రపతి ఎమ్.వెంకయ్యనాయుడు గురువారం, హైదరాబాద్ లో ఆవిష్కరించారు. అలాగే సదస్సులో ప్రధానాంశమైన బహుళ జాతి సంస్థల సామాజిక బాధ్యత ద్వారా ఆయా సంస్థల ప్రాముఖ్యతను పెంపొందించుకోవడం కు సంబంధించిన పోస్టర్‌ను నేడు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. అజిత్ పాఠక్, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పి.ఆర్. ఎస్.ఐ) జాతీయ అధ్యక్షులు, యు.ఎస్. శర్మ, ఉపాధ్యక్షులు (దక్షిణ భారతదేశం) పి.ఆర్.ఎస్.ఐ., వై.బాబ్జి, పూర్వ ఉపాధ్యక్షులు (పి.ఆర్.ఎస్.ఐ), డా. వేణుగోపాల రెడ్డి, ఛైర్మన్, పి.ఆర్.ఎస్.ఐ, హైదరాబాద్ శాఖ మరియు కె.యాదగిరి సంయుక్త కార్యదర్శి, పి.ఆర్.ఎస్.ఐ, హైదరాబాద్ శాఖ పాల్గొన్నారు. ఈ సదస్సులో దేశం నలుమూలల నుండి సుమారు 400 మంది పబ్లిక్ రిలేషన్స్ అధికారులు, పబ్లిక్ రిలేషన్స్ బోధిస్తున్న వివిధ యూనివర్శిటీల నుండి ఆచార్యులు, తదితరులు పాల్గొంటారు.

# ఆధునిక తమిళ, తెలుగు కథల తులనాత్మక సదస్సు

యానాం : సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక డా. ఎస్. ఆర్.కె.ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో సెమినార్ హాలులో ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు ఆధునిక తమిళ - తెలుగు కథల తులనాత్మక సదస్సు జరిగింది. సాహిత్య అకాడమీ తరపున చంద్రశేఖర్ రాజు స్వాగతం పలికారు. సదస్సును ప్రిన్సిపాల్ డా.వరుగు భాస్కరరెడ్డి ప్రారంభోత్సవం చేయగా సాహిత్య అకాడమీ సాధారణ సభ్యులు సుందర మురుగన్ అధ్యక్షత వహించారు. ప్రారంభంలో యస్.వి.రచనాసింగ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రముఖ కథా రచయిత దాట్ల దేవదానం రాజు తన కలకోపన్యాసంలో తమిళం - తెలుగు భాషలు, ప్రాంతాలు, ఆచారాలు వేరైనా కథల్లో చూపించే మానవ స్వభావాలు, ఉద్వేగాలు, మనస్తత్వ విశేషరి ఒకటే అన్నారు. పఠనాసక్తి తక్కువైన నేటి కాలంలో నిడివి తక్కువైన కథలు రెండు భాషల్లో వస్తున్నాయని, పత్రికలు వాటిని ప్రోత్సహిస్తున్నాయని దేవదానం రాజు తెలిపారు. తమిళం మాతృభాషగా గల సుందరమురుగన్ రెండు తెలుగు అనువాద కథల్ని వినిపించి విశ్లేషించారు. పుదువై యుగ భారతి తమిళ ప్రసంగాన్ని సాహిత్య అకాడమీకి చెందిన చంద్రశేఖర్ రాజు తెలుగు అనువాదం చేశారు. మధ్యాహ్నం 2.30 గం॥లకు జరిగిన రెండో సమావేశానికి సుప్రభారతి మణియన్ అధ్యక్షత వహించి తమిళ-తెలుగు తొలినాటి కథల గురించి వివరించారు. ఎ.హుసేన్ తమిళ - తెలుగు కథల్లో సంస్కృతి గురించి, పి. అమ్ముదేవి తమిళ, తెలుగు కథల్లో స్త్రీవాదం, పి. తిరునావుక్కరసు సమకాలీన తమిళ, తెలుగు కథలు, ఎన్. వజ్రవేలు తమిళ, తెలుగు కథల్లో దళిత ఆలోచనలు అంశాల గురించి సోదాహరణంగా వివరించారు.కళాశాల అధ్యాపకులు ఝాన్సీరాణి, మూర్తి, వీరభద్రరావు, వెంకటస్వామి, నరేష్, చంద్రశేఖర్, సుధాకర్, సూర్యప్రకాష్, శ్రీలత, జ్యోతి, భారతి హాజరయ్యారు. పాలెబాబు, సత్యనారాయణ, చిరంజీవేశ్వరరావు, ఉంగరాల బూరిబాబు, గుత్తుల రామారావు, కృష్ణవేణి, రాజ్యలక్ష్మి, రామరాజు, మంజు తదితరులు హాజరయ్యారు.

# చోడవరంలో భక్తి,శ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

చోడవరం-చోడవరం పట్ఠణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో నాగుల చవితి వేడుకలు భక్తి,శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సమేతంగా పుట్టవద్దకు చేరుకుని నాగేంద్రునికి పాలు, గ్రుడ్డులు, నువ్వుపప్పు ఉండలు, సమర్పించి పూజలు నిర్వహించారు. అలాగే కార్తీక మాసం సందర్భంగా చోడవరం స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయం, ముద్దుర్తి సంగమేశ్వర స్వామి, గవరవరం, వెంకన్నపాలెం, రాయపురాజుపేట కాశీ విశ్వేశ్వర స్వామి టాలయాలు, జుత్తాడ మల్లిఖార్జున స్వామి ఆల యాలు భక్తులతో కళకళ లాడాయి. నాగుల చవితి సందర్భంగా ఆయా గ్రామాలలో కుటుంబ సభ్యులు, బంధువుల వీధులు పుట్ట వద్దకు సామూహికంగా తరలిరావడంతో పండుగ సందడి నెలకొంది.



అంభేరుపురం మగతా కళ్లాలు పుట్టవద్ద కుటుంబ సమేతంగా పూజలు చేస్తున్న స్థానికులు

# భీమిలి సెంటాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సునామీపై మాక్‌డ్రిల్




భీమునిపట్నం: ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు తీసుకోవలసిన ముందు జాగ్రత్తల పై అవగాహనా కార్యక్రమం గురువారం స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్ గ్రౌండ్ లో గవర్నమెంట్ ఆఫ్ జపాన్ మరియు యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (యుఎన్‌డిపి) వారు సంయుక్తంగా నిర్వహించారు. సముద్ర తీర ప్రాంతంలో ఉన్న పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్టు నిర్వాహకులు తెలియజేశారు. ప్రకృతి వైపరీత్యాలు సునామి, వరదలు, తుఫా నులు సంభవించినప్పుడు మనల్ని ఎలా కాపాడుకోవాలి ఎదుటి వారిని ఎలా రక్షించాలి మనం తీసుకోవలసిన ముందస్తు చర్యలు మొద లైన అంశాల పై అవగాహన విద్యార్థులకు కల్పిస్తూ ప్రజలలోకి ఈ కార్యక్రమం తీసుకు వెళ్లడం జివియంసి కమిషనర్ సృజన ఉద్దేశ్యం అని నిర్వాహకులు తెలియజేశారు. ఈ మాక్‌డ్రిల్ లో యుఎన్‌డిపి నుంచి శ్రీనివాస్ రాజామణి, బీరేందర్ సింగ్, గౌతమ్, రిషి, మంగరాజు, రావు కుమార్, సెయింట్ ఆన్స్ హై స్కూల్ కో ఆర్డినేటర్ సిస్టర్ దీప, సెయింట్ ఆన్స ఇంగ్లీష్ మీడియం హెడ్ మాస్టర్ సిస్టర్ సీనా, సిస్టర్ లిల్లీ, జివియంసి జోనల్ కమిషనర్ గోవిందరావు, జివియంసి పాఠశాల సూపర్‌వైజర్ ఎన్.సాంబ శివరావు, వై.ప్రతాప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద 42వ తిరోభావ దినోత్సవము




విశాఖపట్నం : శ్రీశ్రీశ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద 42వ తిరోభావ దినోత్సవం పురస్కరించుకొని గురువారం శ్రీ కృష్ణ మందిరం సీతమ్మధారనందు అంగరంగ వైభోగముగా నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ గురువుకి మహా అభిషేఖం 108 కలశాలతో వైభాగముగా నిర్వ హించడం జరిగింది. అనంతరము పూజలు నిర్వహించి విగ్రహానికి పుష్పాలను అర్పించి సంకీర్తన నిర్వహించారు.

హరే కృష్ణ మూమెంట్, అక్షయ పాత్ర ఫౌండేషన్ శ్రీశ్రీశ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద ఆశయము కొరకు ప్రారంభించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగముగా కెజిహెచ్ నందు సహ భోజనం కార్యక్రమము రోగి సాయకులకు మూడు పూటలా రోజుకు 1400 మందికి భోజన సదుపాయము కల్పిస్తున్నారు.

అక్షయ పాత్ర ద్వారా రోజుకు విశాఖపట్నం లో 60000 మంది స్కూల్ పిల్లలకు మధ్యాహ్నా భోజనం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము మరియు భారత ప్రభుత్వము సహకారముతో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమము డాక్టర్ నిష్కించిన భక్తదాస ప్రెసిడెంట్ హరేకృష్ణ మూమెంట్ వారి అధ్వర్యములో నిర్వహించడం జరుగుతుంది.

# రాష్ట్రపతి అవార్డు గ్రహిత ఉపాధ్యాయుడు మూర్తికి అత్మీయ సత్కారం
## విద్యారంగంలో సుదీర్ఘకాలం పాటు సేవలు




విశాఖపట్నం : కేంద్రీయ విద్యాలయా పాఠశాలలో సుదీర్ఘ కాలం పాటు విశేష సేవలందించిన సత్యవాడ సత్య నారాయణమూర్తి గురువారం పదవీవిరమణ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు అత్మీయ సత్కారం చేశారు. 1981లో ఉపాధ్యాయ వృత్తిలోనికి ప్రవేశించిన ఎస్ఎస్ఎన్ మూర్తి అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో అవార్డులు పొందారు. రీజనల్ స్థాయి నుంచి జాతీయ స్థాయివరకు ఎన్నో అవార్డులు పొందారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుతో పాటు రాష్ట్రపతి అవార్డును పొందారు. ఖాట్మాండు ఇండియన్ ఎంబసీలో నాలుగేళ్ళపాటు , నౌసేన బాగ్‌లో పదేళ్ళపాటు , మల్కాపురంలో 10 ఏళ్లు పాటు కేవీ వాల్తేర్‌లో 14 ఏళ్లు పాటు పనిచేశారు. ఎక్కడ పని చేసినా తనకంటూ ఒక గుర్తింపు పొందారు.

విద్యార్థులకు చదువుతో పాటు స్కాట్ వైపు అకర్షితులు చేయడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిది. రాజపురస్కార్, రాష్ట్రపతి వంటి క్యాంపులకు విద్యార్థులు ఎక్కువమంది ఎంపిక కావడంలో ఆయన ఇచ్చిన శిక్షణ అనడంలో అతిశయోక్తి లేదు. దేశంలో జరిగే మేజర్ స్కాట్ క్యాంపులకు నాయకత్వం వహించడం అయన సమర్థతకు నిదర్శనం . సౌట్ క్యాంపులో బాగంగా నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాలు పర్యటించారు. రాష్ట్రపతి అవార్డు సాధించినవారు పదవీ విరమణ పొందిన తరువాత మూడేళ్ళ పాటు పనిచేసే అవకాశం కల్పించడం విద్యార్థులు చేసుకున్న అదృష్టంగా భావించాలి. అత్మీయ సత్కార కార్యక్రమంలో కేవీ వాల్తేర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రాజు, హెచ్‌ఎం బాగ్యవల్లి, పిఇటి మోహన్‌రావు, మట్టపల్లి రేఖ తదితర్లు పాల్గొన్నారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్
# తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ ప్రారంభం



కంచరపాలెం : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, విశాఖపట్నం జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్, రైల్వే న్యూ కాలోని స్కౌట్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు గుంటూరు నరసింహమూర్తి విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిం చడానికి, వాళ్లలో దాగివున్న సృజనాత్మకతను వెలికితుయుటకు స్కౌట్ దోహదపడుతుంది. ప్రతి విద్యార్థి స్కౌట్లో చేరడం ఎంతో ముఖ్యం. స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేర డం వాళ్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి పి. సుశీల, జిల్లా ట్రైనింగ్ కమిషనర్ డి.వేణుగోపాల్, స్కౌట్ మాస్టర్స్ ఎస్.వి. రమణ,ఎండి ముక్తర్ అలీ, ఏ.స్వామినాయుడు, యూ.వి. ప్రసాద్ రావు,కోటేశ్వర మిశ్రా, వి.త్రినాథరావు, షరీఫ్ ఎం.హరీష్ కుమార్, పి. కిషన్ కుమార్, జి.జానకి రాము, ఏ.గురునాథ్‌రావు, గైడ్ కెప్టెన్స్ సిహెచ్.ఎల్ కామేశ్వరి, పి.వరలక్ష్మి, ఆర్. ధనలక్ష్మి, జీ. సంధ్యారాణీ, రెండు వందల మంది స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను, ఆదర్శాలను అమలు చేసేది బీజేపీ ప్రభుత్వమే

## జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్



భీమునిపట్నం: గాంధీజీ ఆశయాలను,ఆదర్శాలను అమచేసే ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అని బిజెపి జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ తెలిపారు. ఎమ్మెల్సీ మాధవ్ ఆధ్వర్యంలో ఈనెల 16నుంచి జరిగిన గాంధీజీ సంకల్పయాత్ర ముగింపు సభకు తగరపువలస విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలను అమలుచేసే ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అనీ చెప్పారు. మోడీకి కుటుంబ వారసులు ,బంధువులు లేరని అన్నారు. ఓట్ల కోసం బిజెపి ఎన్నడూ ప్రాకులాడదనీ,మోడీ అమలుపరచిన సంక్షేమ పథకాలే ఆయనకు ఓట్లు పడేటట్లు చేసాయాని తెలిపారు. గాంధీజీ వారసులమనీ చెప్పుకున్న గత ప్రభుత్వం ఏమి చేసిందని అన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన ఉండకూడదని తెలిపారు. ప్రజలకి మేలుచేసే పనులు ప్రభుత్వం చేయాలని తెలిపారు. జాతీయ మహిళా మోర్చా కన్వీనర్ మాజీ విశాఖ ఎంపీ దగ్గుపాటి పురంధేశ్వరి మాట్లాడుతూ 2014 వరకూ దేశంలో అన్ని స్కాంలు నడిచాయని, బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ స్కాంలు లేవనీ తెలిపారు.

ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ ఈనెల16 నుంచి 30 వరకూ జరిగిన సంకల్పయాత్ర 240 కిలోమీటర్లు సాగిందని తెలిపారు. ఈ సంకల్ప యాత్రలో ప్రజల సమస్యలు గురించి తెలుసుకున్నట్లు చెప్పారు. వాటిని అమలుచేసే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి హరిబాబు, బీజేపీ నియోజకవర్గ ఇన్ ఛార్జి ఉప్పాడ అప్పారావు, నియోజకవర్గ కన్వీనర్ కోరాడ అప్పారావు, ఎస్సి మోర్చా సిటీ వైస్ ప్రెసిడెంట్ కోడూరు సంజీవ రావు, నాయకులు జీరు సత్యనారాయణ, డాక్టర్ సత్తరవు వాయునందనరావు, రాజ్ కుమార్ పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో ముగిసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



చోడవరం : చోడవరం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గత మూడు రోజులుగా జరుగుతున్న జూనియర్ కళాశాలల సి.ఎం.కప్ రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీలు మూడవరోజు గురువారం ఘనంగా ముగిశాయి. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి ఎం.పి. భీశెట్టి వెంకట సత్యవతి, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఎం.పి సత్యవతి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు జాతీయస్థాయిలోను రాణించి మన రాష్ట్రానికి, ప్రాంతానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ప్రతి క్రీడలోను గెలుపోటములు సహజమన్నారు. అనంతరం ప్రతిభ కనబరచిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.డి, గోతిరెడ్డి రాంబాబు, అసిస్టెంట్ పిడి మురళి,యేడిసి సుధాకర్, జగధీష్ 13 జిల్లాలలో వివిధ కళావాలలకు చెందిన కబడ్డి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో ప్రాణత్యాగాల ఫలితమే నేటి కార్మిక చట్టాలు

- శ్రమజీవులకు అండగా ఏఐటీయూసీ సుదీర్ఘపోరాటాలు
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖరావు
- చట్టాలను హరిస్తున్న కేంద్రప్రభుత్వం
- ఘనంగా ఏఐటీయూసీ శతాబ్ధి ఉత్సవాలు



శ్రీకాకుళం: బ్రిటీష్ కంపెనీల దోపిడీ, దేశీయ పెట్టుబడిదారుల లాభాపేక్ష ఫలితంగా కార్మికులు శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా దేశకార్మిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చి ఎందరో కార్మికుల ప్రాణత్యాగాల ఫలితంగా సాదించుకున్న హక్కులను నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖ రావు అన్నారు. స్థానిక క్రామేడ్ ఎన్ఆర్ దాసరి క్రాంతి భవనంలో ఏఐటీయూసీ 100వ ఆవిర్మావధినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్మిక జండాను ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కీర్తి సూర్యనారాయణ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా షన్మకరావు మాట్లాడుతూ వెట్టి చాకిరీ విముక్తికోసం శ్రమదోపిడీకి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని కొరకూ, కనీస వేతనం కోసం బ్రిటీష్ పాలనలోనే తుపాకీలకు ఎదురోడ్డి ఎందరో కార్మికులు చిందించిన రక్తంనుంచి ఏఐటీయూసీ ఏర్పడిందని, ఎందరో జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకుల త్యాగాల ఫలితంగా ఎన్నో కార్మిక చట్టాలను సాధించుకున్నామన్నారు. పాలకులు కార్మిక చట్టాలను సవరణల పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. నేటికి కూడా చాలా మంది పారిశ్రామిక వేత్తలు కార్మికుల శ్రమను దోపిడీచేస్తునే ఉన్నారన్నారు. మనదేశంలో 1991 నుంచి నూతన ఆర్థిఖ పారిశ్రామిక సరళీకరన విధానలు ముసుగుతలో విదేశీ పెట్టుబడిదారులకు, భహులజాతి సంస్థలకు మన పాలక వర్గాలు కొమ్ముకాసి, కార్మికుల శ్రమను జలగల్లా నిలువుదోపిడీ చేస్తున్నా రన్నారు. నేటికీ కూడా సుప్రికోర్టుతీర్పులను అమలుచేయకుండా కాలయపన చేస్తూ కార్మికలకు అన్యాయం చేస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి బ్యాంకులు, రైల్వే, టెలికం, తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీ పరం చేసి సామాన్య ప్రజలపై పెనుభారాలు మోపుతున్నారన్నారు. నేటికి కూడా సమానపనికి సమానవేతనం అమలుకావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార మథంలో కార్మికహక్కులను ఉల్లంగించిన ఏప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని, దేశంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం, మన రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం కార్మికుల నిరసనజ్వాలల్లో కొట్టుకుపోవటం నిదర్శనమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాల అమలుకోసం దేశఅత్యుత్తమ న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయుటకు పూనుకొని కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగు పరుచుటకు కృషిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు చిక్కాల గోవిందరావు, సీపీఐ శ్రీకాకుళం నియోజకవర్గ కార్యదర్శి బలగ శ్రీరాంమూర్తి, భవన నిర్మాణకార్మిక సంఘం నాయకుల పట్ట ప్రసాద్, బర్ల సోమేశ్వరరావు, చిన్ని అప్పలసూరి, రాజుల మల్లేషు, గండేటి కొండలరావు, రాజులమ్మ, సరస్వతి, రాజేశ్వరి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**-సివిల్‌సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో...**

సివిల్‌సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ అద్వర్యంలో స్థానిక అరసవెల్లి జీసీఎమ్ఎస్ మిల్ ఆవరణలో ఏఐటీయూసీ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌవర అధ్యక్షులు చిక్కాల గోవిందరావు ఏఐటీయూసీ జండాను ఆవిష్కరించి, ఏఐటీయూసీ వందసంవత్సరాల పోరాటాలను, చరిత్రను, సాధించిన కార్మిక చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కెంబూరి శ్రీమన్నారాయణ, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కీర్తి సూర్యనారాయణ, హమాలీ యూనియన్ నాయకులు కాంతారావు, సత్యం, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

**-జట్టు కళాసీ యూనియన్ ఆధ్వర్యంలో...**

జిల్లా జట్టు కళాసీ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు పెద్ద మార్కెట్ కూడలి వద్ద యూనియన్ అధ్యక్షులు ముద్దాడ రాము ఏఐటీయూసీ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యమ్రంలో యూనియన్ గౌరవ సలహదారు కీర్తి సూర్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు అనపాన షన్ముఖరావు, చిక్కాల గోవిందరావు, హమాళీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దబ్బాగురువు-పాటిపల్లి తారురోడ్డు పనులు ప్రారంభించాలి

## - సీపీఎం రాష్ట్ర నాయకులు కిల్లో సురేంద్ర డిమాండ్



దబ్బాగరువు, పాటిపల్లినకు రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తున్న కిల్లో సురేంద్ర, ఆయా గ్రామాల ప్రజలు

అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం హుకుంపేట మండలంలోని మత్స్య పురం పంచాయతీ దబ్బా గురువు-పాటిపల్లి వరకు పెద బూర్గుల, బంగారు మెట్ట మీదుగా 6 కిలో మీటర్ల దూరం రూ.4 కోట్లతో 2014 సంవత్సరంలో గ్రాంట్ అయిన తారు రోడ్డు వెంటనే ప్రారంభించాలని సీపీఎం పార్టీ హుకుం పేట మండల కమిటీ ఆధ్వర్యంలో మత్స్యపురం పంచాయతీ ప్రజలతో కలిసి తారు రోడ్డు పనులు వెంటనే పారంభించాలని రాష్ట్ర నాయకులు కిల్లోసురేంద్ర ప్రజ లతో కలిసి డిమాండ్ చేశారు. సురేంద్ర మాట్లాడుతూ తారురోడ్డు లేక మట్టి రోడ్డులో ప్రయాణం, రవాణాకు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వ్యాన్, జీపులు, ఆటోలు, బైక్‌లు తిరగాలంటే చాలా కష్టంగా ఉందని, జబ్బు చేస్తే అంబులెన్స్ రావటం లేదని, తక్షణమే తారు రోడ్డు పనులు ప్రారంభించాలని లేకుంటే ఆందో ళన ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు లక్ష్మణరావు, కొండలరావు, రామారావు యూత్ ప్రజలు పి.సుబ్బారావు, వంతాల సైతు, దేముడు, నాగేశ్వరరావు, వంతాల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగులచవితి పూజలు



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో గురువారము భక్తి శ్రద్దలుతో నాగులచవితి పూజలు అంగరంగ వైభవంగా జరి గాయి. వైసీపీసెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీను వాసురావు దంపతులు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, దంపతులు, వైసీపీ మండల పార్టీ ప్రెసిడెంట్ సిరపురపు అప్పల నాయుడు దంపతులు, గ్రామపెద్దలు పైల పోతినాయుడు (పెద్దింటి) దంపతులు తదితరులు పుట్టవద్దకు చేరుకుని గుడ్లు, పాలుపోసి భక్తి శ్రద్ధలతో నాగులచవితి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# నేడు శ్రీ కనకదుర్గాలయంలో సామూహిక కుంకుమార్చనలు

పెద్దాపురం : జై శ్రీ మరిడమ్మ.... నవంబర్ 1వతేదీన శ్రీ మరిడమ్మ అమ్మ వారి హిందూ ధర్మ ప్రచారం కార్యక్రమంలో భాగంగా వడ్లమూరు నందు శ్రీ కనకదుర్గాలయంలో ఉదయం 10:00 నుండి 12:00 వరకు సామూహిక కుంకుమార్చన, లలిత సహస్ర పారాయణ జరుగును, తదుపరి అమ్మవారి ఫోటో మరియు ప్రసాదము భక్తులకు వితరణ చేయబడును. కావున విశేషంగా భక్తులు పాల్గొని పై కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

# భీమిలీలో నాగులచవితి వేడుకలు



భీమునిపట్నం: మండలంలో మరియు పట్టణంలో నాగుల చవితి పండుగను ఘనంగా జరుపు కున్నారు. తమ పిల్లల్ని, తమని, చల్లగా చూడాలని పుట్టలో పాలు పోసి చలిమిడి, చిమ్మిలి, గుడ్లు నైవేద్యం పెట్టి బాణసంచా సందడితో పిల్లలు, పెద్దలు ఆనందో త్సాహాలతో నాగ దేవతను భక్తి శ్రద్ధలతో ప్రార్థించు కున్నారు. స్థానిక నాగేంద్రస్వామి ఆలయంలో ఉదయం నుండి అభిషేకాలు, పూజలు నిర్వహించారు.



నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ రూరల్ సబ్బవరం మండలం, అంతకాపల్లి పంచాయితీ రావులమ్మపాలెం గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి పుట్ట వద్దకు వెళ్లి భక్తిశ్రద్ధలతో నాగదేవతను పూజించి మొక్కులు తీర్చుకున్న వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, కుటుంబ సభ్యులు, అంతకాపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవింద్ మరియు బంధుమిత్రులు



విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారిని, ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారిని దర్శించుకుని మహా స్వామి వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి స్వామి వారి ఆశీర్వాదం పొందుతున్న జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు

## నవంబర్ 21న ముఖ్యమంత్రి పర్యటన

అమలాపురం: ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని ఐ పోలవరం మండలం పశువుల్లంకలో గోదావరిపై నూతనంగా రూ.35కోట్లుతో పిఎంజిఎస్‌వై నిధులతో నిర్మించిన వారధిని నవంబర్ 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ డి మురళీధర్ రెడ్డి తెలియజేశారు. బుధవారం అమలాపురం రూరల్ మండల భట్లపాలెం బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాకు హాజరైన కలెక్టర్ విలేకర్లతో మాట్లాడుతూ నవంబర్ 21న ప్రపంచ మత్స్యకార దినోత్సవం కావడంతో ఎన్నో సంవత్సరాలుగా మత్స్యకారులు ఎదురుచూస్తోన్న జీవన భృతిని ఆ రోజు ముఖ్యమంత్రి పంపిణీ చేయున్నారని తెలిపారు. ఈ బ్రిడ్జివల్ల 12 వేల మంది ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## పీసీసీ కార్యదర్శి వంటెద్దు బాబీకి మాతృ వియోగం



అమలాపురం: అమలాపురానికి చెందిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి వంటెద్దు బాబీ మాత ృమూర్తి వంటెద్దు హైమావతి(72) మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మ ృతి చెందారు. హైమావతి కి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆమె అంత్యక్రియలు బుధవారం నిర్వహించారు. బాబీ మాత ృమూర్తి భౌతిక కాయాన్ని ఏఐసీసీ కార్యదర్శి గిడుగు రుద్రరాజు, కాంగ్రె స్ నాయకులు కల్వకొలను తాతాజీ, అయితాబత్తుల సుభాషిణి, సెహన్ షా, వైసిపి నాయకులు వంటెద్దు నాయుడు, కొర్లపాటి కోటబాబు, జనసేన నాయకులు ఏడిద శ్రీను, యాళ్ల బాబీ, తెదేపా నాయకులు మాజీ మునిసిపల్ చైర్మన్ యాళ్ల సతీష్ తో పాటు పట్టణంలోని పార్టీలకు అతీతంగా ప్రముఖులు సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సంతాపం ప్రకటించారు.

## విశాఖ శారదా పీఠంలో స్వరూపానందేంద్ర సన్నిధిలో ప్రభాకర్



కాకినాడ : విశాఖ శారదా పీఠంలో శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా కాకినాడ చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు రాయవరపు ప్రభాకరరావు స్వరూపానందేంద్ర మహా స్వామి వారిని దర్శించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా స్వామి వారు ప్రభాకర్ ఆశీర్వదిస్తూ సమాజం హితం కోసం జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు.

## జాబ్ మేళా ద్వారా 2500 మందికి ఉద్యోగాలు

అమలాపురం: తన తండ్రి చింతా కృష్ణమూర్తి సామాజిక సేవా కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత యిచ్చేవారని, వారు చనిపోవడంతో వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళేందుకుగాను వారిపేరున ఫౌండేషన్ ఏర్పాటు చేసి సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నట్లు పార్లమెంటు సభ్యులు చింతా అనూరాధ తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా 2500 మందికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని, అందరికీ ఉద్యోగాలు వస్తే మేము ఆశించిన ఫలితం దక్కినట్లేనని అన్నారు. యువత చదువుకుని ఖాళీగా ఉండకుండా వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపి సూచించారు. అమలాపురం చుట్టుప్రక్కల పోటీ పరీక్షలకు పరీక్ష కేంద్రాలు లేవని, ఇందుకు ముఖ్యంగా బిఎస్‌ఆర్‌బికి సంబంధించి పరీక్షా కేంద్రం ఏర్పాటుకు తాను కృషి చేస్తున్నానని ఎంపి తెలిపారు. ప్రభుత్వ , ప్రైవేటు రంగాలల వచ్చే ప్రతీ ఉపాధి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డి మురళీధర్ రెడ్డి అన్నారు. అమలాపురం రూరల్ మండలం భట్లపాలెం బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం చింతా కృష్ణమూర్తి , కాకినాడ వికాస సంయుక్త ఆధ్వర్యంలో ర్పాటుచేసిన మెగా జాబ్ మేళాలో ముఖ్య ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన మూడున్నర నెలల్లోనే జిల్లాలో 4లక్షలకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. మన ప్రాంతంలోనే ఒయన్‌జిసి, రిలయన్స్, తదితర పబ్లిక్ సెక్టార్లు కంపెనీలు అనేకం ఉన్నాయని, ఉపాధి కల్పించే సమయంలో 75శాతం స్థానికులకు ఇవ్వాలని, దీనిని అమలు చేయడం చాలా ముఖ్యమని కలెక్టర్ అన్నారు. అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనూరాధ ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటుకు ఎంతగానో కృషి చేశారని, అలాగే రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ జాబ్ మేళా ఏర్పాటు అంశాన్ని అనేక సార్లు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో 45 మల్టీ నేషనల్ కంపెనీలు ద్వారా 2500 మందికి ఉపాధి అకాశాలు కల్పించడం జరుగుతుందని, ఈ మేళాకు హాజరైన అందరికీ ఉద్యోగాలు రావాలని ఆశిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, కాకినాడ వికాస డైరెక్టర్ కె లచ్చారావు, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాజబు, మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, ఆర్డీఓ బిహెచ్ భవానీ శంకర్, తహశీల్ధార్ మాధవరావు, పికె రావు, బివిసి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ బోణం కనకయ్య, ఐఆర్‌ఎస్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ టిఎస్‌ఎన్ మూర్తి, టి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నటి గీతాంజలి కన్నుమూత



హైదరాబాద్ : సీనియర్ నటి గీతాంజలి (62) కన్నుమూశారు. బుధవారం ఆమెకు గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఆమెకు రాత్రి 11.45 గంటలకు మరోసారి గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. గీతాంజలి తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మళయాలం, హిందీ భాషల్లోనూ నటించారు. సహనటుడు రామకృష్ణను వివాహం చేసుకున్న గీతాంజలి అసలు పేరు మణి.

తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో జన్మించిన గీతాంజలి 1961లో ఎన్టీఆర్ దర్శకత్వం వహించిన సీతారామ కళ్యాణం ద్వారా వెండితెరకు పరిచయమయ్యారు. ఈ సినిమాలో ఆమె సీత పాత్రలో నటించి మెప్పించారు. కాలం మారింది, పూల రంగడు, శారద, డాక్టర్ చక్రవర్తి, పూలరంగడు, మురళీకృష్ణ, అవేకళ్లు, సంబరాల రాంబాబు, కలవారి కోడలు, గుఢచారి 116, దేవత, నిండు హృదయాలు వంటి హిట్ సినిమాల్లో నటించి మంచిపేరు సంపాదించారు. తరువాతి కాలంలో క్యారక్టర్ ఆర్టిస్ట్‌గా మారిన ఆమె పెళ్ళైన కొత్తలో,మాయాజాలం, భాయ్, గ్రీకువీరుడు తదితర చిత్రాల్లో నటించారు. కాగా, గీతాంజలి చివరి చిత్రం తమన్నా కథానాయికగా రూపొందుతున్న దటీజ్ మహాలక్ష్మిలో నటించారు. గీతాంజలి నంది అవార్డు కమిటీ మెంబర్‌గా కూడా పనిచేశారు. ప్రముఖ నటి గీతాంజలి మరణంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు సినిమాల్లో గీతాంజలి చెరగని ముద్ర వేశారని ఆయన కొనియాడారు. ఇతర భాషా చిత్రాల్లో కూడా నటించిన గీతాంజలి అక్కడ కూడా తన ప్రతిభ చూపారని పేర్కొన్నారు. గీతాంజలి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరోవైపు గీతాంజలి అంత్యక్రియలు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో జరుగుతాయి.

# నేడు ఇసుక సమస్యపై ఆకలి కేక

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక

కాకినాడ: ఇసుక కొరత ,నాలుగు నెలలుగా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి దృష్ట్యా కరువు భృతి ఇరవై వేలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ,భవన నిర్మాణ కార్మిక సంఘం,సగర సంఘము అద్వర్యంలో ఆకలి కేక నిర్వహిస్తున్నట్లు దీనికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రానున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు ,సగర సంఘం జిల్లా అధ్యక్షులు నక్క కిషోర్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పి.ఎస్.నారాయణ తెలిపారు. నాలుగు నెలలగా ఇసుక లేక ఉన్నారని ఇప్పటికీ పూర్తిగా పని దొరకలేదని వారు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగహన్ రెడ్డి ఇసుక పై దీనిపై స్పష్టత రాలేదని ఆయన తెలియజేశారు.ఇసుక కొరత కారణంగా పనులు లేక నిర్మాణ రంగ కార్మికులు పొట్ట చేత్తో పట్టుకుని వలసలు పోయారని ఈ క్రమంలో వారిని ఆదుకోవడం కోసం రూ.20 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కోసం నిర్మాణ రంగ ఆకలికేకలు రాష్ట్ర ప్రభుత్వం తెలియడం కోసం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయకత్వంలో భవన నిర్మాణ కార్మికులు ఆకలి కేకలు వేస్తారని దీనిని జయప్రదం చేయాలని కోరారు.

# కధం తొక్కిన జనసైనికులు

### కార్మికులకు మద్దతుగా ధర్నా



కాకినాడ : ఇసుక కొరతతో ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు మద్దతుగా జనసైనికులు కాకినాడలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ విధానాలుతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు.కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జిల్లాకు చెందిన ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇసుక సరఫరా పై స్పష్టమైన వైఖరిని లేక భవన నిర్మాణ రంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కొని కార్మికులు పనులు లేక కుటుంబాలతో సహా పస్తులు వుంటున్నారన్నారు. అనేక అనుబంధ రంగాల్లోని కార్మికులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఆన్లైన్ బుకింగ్ లో ఇసుక సరఫరా ఎక్కడా అమలు కావడం లేదని అన్నారు. ఇసుక కొరత లేకుండా అన్నివర్గాల వారికి అందుబాటులోకి తేవాలని, కొరత కారణంగా ఉపాధి కోల్పోయిన కార్మికులకు రూ.10వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఛలో విశాఖపట్నం కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో నాయకులు రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్, పంతం నానాజి, కందుల దుర్గేష్, మాకినిడి శేషుకుమారి, శెట్టిబత్తుల రాజబాబు, పాఠంశెట్టి సూర్య చంద్ర, తుమ్మల రామస్వామి అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## వీరోచిత పోరాట యోధుడు పటేల్ ఎస్‌పీఎఫ్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీ




కాకినాడ : దేశానికి స్వాతంత్ర్యం కోసం వీరోచిత పోరాట పటిమ చూపినపోరాట యోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన పోరాట పటిమ ఆదర్శంగా తీసుకోవాలని రక్షణ దళం ఇన్‌స్పెక్టర్ కేశవ రాము అన్నారు.ఏపీ ప్రత్యేక రక్షణ దళం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 144వ జన్మదిన సందర్భంగా కాకినాడ ప్రత్యేక రక్షణ దళం ఇన్‌స్పెక్టర్ వై.వి.కేశవరాము ఆధ్వర్యంలో ఏక్తా దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సర్పవరం జంక్షన్ మీదుగా భానుగుడి జంక్షన్ వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కేశవరాము మాట్లాడుతూ భారత దేశానికి ప్రధమ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ అని ఆయన సేవలను కొనియాడారు.దాదాపు 562 సంస్కరణలు ఏకం చేస్తూ భారత దేశ ఐక్యతకు పాటు పడ్డారని, ఆయన చేసిన ఉద్యమానికి మహాత్మాగాంధీచే సర్దార్ అనే బిరుదు పొందారన్నారు. భారతదేశానికి స్వతంత్రం రావడంలో వీరోచిత పోరాటం చేయడంలో అతని ధైర్య సాహసాలు పోరాట పటిమ వలన ఉక్కు మనిషిగా పేరు తెచ్చుకున్నారని,ప్రతి ఒక్కరు దేశ సమగ్రతకు,దేశ భద్రతకు కృషి చేయాలని కోరారు. తదనంతరం సిబ్బందిచే ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్స్ రాము,సబ్ ఇన్‌స్పెక్టర్ వాసు,ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం గర్వించదగ్గ మహిళా నాయకురాలు ఇందిరా గాంధీ



విశాఖపట్నం : భారతదేశం గర్వించదగ్గ నాయకురాలు ఇందిరా గాంధీని కొనియాడారు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 35వ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు మరియు జైల్ రోడ్డు వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంకు వెంకటేశ్వరరావు పర్వీన్ కాల్ వజపర్తి శ్రీనివాస రావు సుధా వి ఎస్ కవి జి ఎంకే దాసు గంగాధర్ పివి సత్యం శేషం శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఈరోజు మన గౌరవ రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి పార్టీ నగర కార్యాలయంలో వైసీపీ శ్రేణులతో సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మంత్రి mp, mla లు, ఇంచార్జి లు,పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులతో కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది..

## ఘనంగా ప్రిన్సిపాల్ తాడి పెద్దబ్బాయికు సన్మానం

అమలాపురం : అమలాపురం మండలంలోని సమనస గ్రామంలో గల ఎంజెపిఎపి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తాడి పెద్దబ్బాయి పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆయనకు పలువురు మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిచేందుకు ఆయన చక్కని ప్రణాళికలు వేసి వారి భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటు పడ్డారన్నారు.

# వైద్యరంగంలో మార్పులను అవగాహన చేసుకోవాలి

### గీతం దంతకళాశాల వార్షికోత్సవంలో ఎఎమ్‌సి ప్రిన్సిపాల్



సాగర్‌నగర్: వైద్య విద్యార్థులు కేవలం తమ కోర్సుకు సంబంధించిన విషయాలకే పరిమితం కాకుండా వైద్య రంగంలో వస్తున్న పలు మార్పులపై అవగాహన పెంచకునే ప్రయత్నం చేయాలని ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. పి.వి. సుధాకర్ పిలుపునిచ్చారు. గీతం దంత కళాశాల ఆసుపత్రి వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. దేశంలోని వైౖ విద్యలో సమూల మార్పులకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ముఖ్యంగా కోర్సు పూర్తి అయిన అనంతరం వైద్య పట్టభద్రుల సామర్థ్యాన్ని పరీక్షించిన మీదటే వైద్య వృత్తిలోకి అడుగుపెట్టేలా మార్పులు జరుగుతున్నాయన్నారు. గీతంతో ఆంధ్ర వద్య కళాశాల భాగస్వామ్య ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

గీతం అద్యక్షుడు ఎం. శ్రీభరత్ మాట్లాడుతూ విద్యార్థులు వైఫల్యాలకు కుంగిపోరాదని, ప్రయత్నం అనేది నిరంతరం కొనసాగిస్తున్నప్పుడే అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవచ్చునన్నారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ ప్రొ. కె. గంగాధర్ ప్రసాద్ కళాశాల వార్షిక నివేదికను సమర్పిస్తూ ఈ ఏడాది 150కి పైగా ఉచిత వైద్య శిబిరాలు, 70కి పైగా పాటశాల దంత పరీక్షా శిబిరాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. వై. రవిశంకర్, కె.వి. ప్రభాకర్, కల్చరల్ కమిటీ చైర్మన్ సిహెచ్. శ్రీనివాస్ పాల్గొన్నారు.


## ఇసుక కొరత వల్ల కార్మికులకు తీవ్ర ఇబ్బందులు

అమలాపురం : ఇసుక కొరత వల్ల భవన నిర్మాణ రంగ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. స్థానిక బిజెపి నాయకులు మోకా వెంకట సుబ్బారావు నివాసంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రూ.26వేల లక్షల కోట్లు కేటాయించగా దీనిలో అన్ని రాష్ట్రాలకు రూ.15 వేల లక్షలకోట్లు ఇస్తుందని బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. దీనిలో ప్రధానంగం 1.50వేల కోట్లు ఉద్యోగుల జీతాలు పెన్షన్లు ఇస్తుందని, అలాగే వీటిలో ప్రాధాన్యత పరంగా రూ.45వేల కోట్లు త్రాగునీటి కోసం , రూ. 40వేల కోట్లు ఉపాధి హామీకి, చెట్టు నీరు పథకం కూడా అధిక మొత్తంలో కేంద్ర ప్రభుత్వం నిధులు రాష్ట్రానికి మంజూరు చేయగా వాటిని తెలుగుదేశం ప్రభుత్వం తమ స్వప్రయోజనాలకోసం వాడుకుందన్నారు. చంద్రబాబు నాయుడు గత ఐదు సంవత్సరాలతో ఎన్‌ఆర్‌జిఎస్‌తో ఎంత అభివృద్ధి చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం కేంద్రం ఇచ్చే నిధులను ఏఏ పథకంలో ఎంత వినియోగిస్తున్నారో స్పష్టంగా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం నిజాయితీతో వ్యవహరిస్తూ ప్రధానమంత్రి కేంద్ర మంత్రి వ్యవస్థలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు.

హెల్త్ పై ఒక కమిటీ వేశారని, వచ్చిన కమిటీలు గ్రామాలలో పర్యటించి ప్రజల అభిప్రాయాలు సేకరిస్తున్నాయా? వచ్చిన నిధులు ఏ విధంగా దుర్వినియోగం అవుతున్నాయో అని ముఖ్యమంత్రి జగన్‌కు అవగాహన ఉందా? ఆయన ప్రశ్నించారు. పోలవరంలో కంటే ఎక్కువ అవినీతి ఈ పథకాలలో జరిగిందన్నారు. వేసిన కమిటీలన్నీ ప్రజలను ఎవరినీ కలవడం లేదన్నారు. ప్రస్తుం ముఖ్యమంత్రి జగన్ వేస్తున్న కమిటీలు క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలని, దీని ద్వారా ప్రజలకు అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.వి.నాయుడులు , మోకా వెంకట సుబ్బారావు, చిట్టూరి రాజేశ్వరి, దేవాదుల సూర్యనారాయణమూర్తి, అరిగెల తేజ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక ధర్మ పోరాటాలకు వేదిక విశాఖ శారదాపీఠం








( మొదటి పేజీ తరువాయి )

సరస్వతి మహా స్వామి జన్మదినోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా సాగాయి. అంబరాన్నంటేలా జన్మదినోత్సవ సంబరాలను నిర్వహించారు. జన్మదినోత్సవ శుభవేళ విశాఖ చినముషిడివాడలోని శారదాపీఠం ఆవరణలో సాంప్రదాయబద్ధంగా వేడుకలు జరిపారు. నాగుల చవితి పర్వదిణం పురస్కరించుకుని శాస్త్రోక్తంగా వైదిక కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం శ్రీ వల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకం చేసారు. మహాగణపతి పూజతో ప్రారంభమైన స్వరూపానంద జన్మదిన వేడుకలు వేద పండితులు శ్రీస్వామివారి సమక్షంలో వైధిక కార్యక్రమాలు ప్రారంభించారు. రుద్రక్రమార్చన, ఆవాహంతీ హెూమం, ఆయుష్య హెూమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి తన గురువుగారైన శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతికి పాదపూజ నిర్వహించారు. పూజ్య గురువుల ఆశీస్సులు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తరపున రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి స్వామీజీకి శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందుకున్నారు. టీటీడీ నుంచి జేఈఓ ధర్మారెడ్డి, డాలర్ శేషాద్రి మర్యాదపూర్వకంగా పట్టువస్త్రాలు సమర్పించారు. ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటి స్పీకర్ కోన రఘుపతి, మంత్రులు ఆవంతి శ్రీనివాస్, వెల్లంపల్లి శ్రీనివాస్, రంగనాధరాజు, వి.ఎమ్.ఆర్.డి.ఏ చైర్మాన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ఎంపీలు సత్యవతి, ఎంవీవీ సత్యనారాయణ, పలువురు ఎమ్మెల్యేలు, సినిమా నటులు తనికెళ్ళ భరణి, రాజా రవీంద్ర, గంటా రవితేజ, బీజేపీ నేతలు పెద్దిరెడ్డి, సోము వీర్రాజు, ఎం.ఎల్.సి పివిఎన్ మాధవ్, టీటీడీ బోర్డు సభ్యుడు ఎన్.సుబ్బారావు, పీఠం ట్రస్టీలు డి.నర్సింహారెడ్డి, రొబ్బి శ్రీనివాస్ (నివాస్), తిరుపతిరెడ్డి, ఎం.రాఘవరావు, వ్యాపారవేత్తలు భరత్ రెడ్డి, కరణ్ రెడ్డి, గాయత్రి రవి, లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, వైఎస్ఆర్ సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు, వైఎస్ఆర్ సీపీ నాయకులు బెహరా భాస్కరరావు, రొంగలి జగన్నాధం, కొయ్య ప్రసాదరెడ్డి, మాజీ పీసీసీ సంయుక్త కార్యదర్శి డా. బొగ్గు శ్రీను, స్వామీజి ఆశీస్సులు అందుకున్నారు. జిల్లా అధికారులు కలెక్టర్ వినయ్‌చంద్, పోలీసు కమిషనర్ ఆర్‌కె మీనా, డీసీపీ రంగారెడ్డి మరియు పలువురు అధికారులు స్వామీజీ ఆశీస్సులు అందుకున్న వారిలో ఉన్నారు.

అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం స్వామీజీకి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనాలు పొందారు. టీటీడీతో పాటు కదిరి, అన్నవరం, సింహాచలం, పెనుగంచిప్రోలు, కనకమహాలక్ష్మి, రామతీర్థం, బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానాల నుంచి పండితులు, అర్చకులు స్వామీజీకి శేష వస్త్రములు, ప్రసాదాలు సమర్పించారు. అనంతరం సాయంత్రం పలు సాంస్కృతిక కార్యకమ్రాలను నిర్వహించారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా పేద మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేసారు. పీఠం పరిసరాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. వేడుకలు విక్షించడానికి స్థానికులతో పాటు అనేక ప్రాంతాలనుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బాణసంచా కాల్పులు అందరిని ఆకట్టు కున్నాయి. స్వామి వారి జన్మదిన మహెూత్సవాలను ఆహ్వాన కమిటీ సభ్యులు, స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ పర్యవేక్షించారు.

### గవర్నర్ కు స్వామీజీ ఆశీస్సులు

విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రత్యేకంగా విశాఖకు వచ్చారు. మధ్యాహ్న సమయంలో శారదాపీఠానికి విచ్చేసి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. అంతకుముందు పీఠం ఆవరణలో ఉన్న శ్రీ శారద స్వరూప రాజశ్యామలా దేవి, ఆంజనేయ, సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలను సందర్శించారు.

### శ్రీచరణుల జన్మదినం సర్వమానవాళికి పర్వదినం

ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి మాట్లాడుతూ శ్రీచరణుల జన్మదినం సర్వమానవాళికి పర్వదినమని అన్నారు. పూజ్య గురువుల జన్మదినము రానున్న కాలంలో హిందూ ధర్మపరిరక్షణ దినోత్సవంగా నిర్వహిస్తామని తెలిపారు. విశాఖ శ్రీ శారదాపీఠం అనేక మందికి ఆధ్యాత్మిక మార్గంలో నిడిపిస్తుందని తెలియజేసారు. గురుదేవుని అనుగ్రహంతోనే తాను చేపట్టిన హిందూ ధర్మ ప్రచార యాత్ర దిగ్విజయంగా సాగుతోందన్నారు.

రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ స్వరూపానందేంద్ర హిందూ సమాజ శ్రేయస్సు కోసం చేస్తోన్న కృషి మనమంతా చేసుకున్న పుణ్యమన్నారు.

ఈ సందర్భముగా ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పూజ్యస్వామివారి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు గైకొన్నారు.











VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.**, Published and Printed at **VIJAYABHANU PRESS**, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com